

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 21, మే 2026 | 16 పేజీలు





## కేంద్రీయ విద్యాలయం

# జాడేది?

*స్థల కేటాయింపులో వివాదం*
*విద్యాలయం ఏర్పాటుకు ఎవరి వైఖరి వారిదే*
*చల్ గల్‌లో ఏర్పాటు చేయడానికి ఎంపీ అరవింద్ ఉత్సాహం*
*నర్సింగాపూర్‌లో ఏర్పాటుకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్*
*ప్రభుత్వం నుండి 6 ఎకరాల భూమి అనుమతులు*
*ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై మండిపడుతున్న ఎంపీ ధర్మపురి అరవింద్*
*ఇప్పటికే ఒక సంవత్సరం వృధా*
*జూన్ నెల దాటితే మరో సంవత్సరం వృధా*
*చల్ గల్ ఏర్పాటు చేయాలని ఎంపీ అరవిందు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ*

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కేంద్ర ప్రభుత్వం జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేయబోతున్న కేంద్రీయ విద్యాలయం కి భూ టాయింపులో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య సమన్వయం కుదరకపోవడంతో ఇద్దరీ మధ్య మాటలు యుద్ధం కొనసాగుతుంది. జగిత్యాల జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకురాగా ఈ విద్యాలయాన్ని మొదట చల్ గల్ వాలంతరి భూమిలో ఏర్పాటు చేయాలని నిజాంబాద్ ఎంపీ అరవిందు కోరారు.

2లో

# తగ్గేదేలే..!



పింఛన్ కోసం ఆగని పన్ను వసూళ్లు
రెండో రోజు కొనసాగిన ఇంటి పన్ను వసూళ్ల పర్వం
పట్టించుకోని ఉన్నతాధికారులు
ఇబ్బంది పడిన వృద్ధులు, వికలాంగులు
మామిడిపల్లిలో మారని పంచాయతీ కార్యదర్శి తీరు
ఖచ్చితంగా వసూళ్లు చేస్తామని తేల్చిచెప్పిన సర్పంచ్ లక్ష్మారెడ్డి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: పింఛన్ డబ్బులు తీసుకోవాలంటే ముందుగా ఇంటి పన్ను చెల్లించాలని ఒత్తిడి చేస్తూ మామిడిపల్లి గ్రామంలో రెండో రోజు కూడా పన్ను వసూళ్ల పర్వం కొనసాగింది. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ గ్రామ పంచాయతీ కార్యదర్శి ముదాం సతీష్ తమ వైఖరిలో మార్పు లేకపోవడంతో గ్రామంలో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇంటి పన్ను చెల్లించిన వారికే ఆధార్ వెరిఫికేషన్ చేస్తామని వెల్లడించడంతో పలువురు లబ్ధిదారులు దుఖం సాగరంతో ఇంటిముఖం పట్టగా పలువురు సర్పంచ్ పన్నాల లకార్ష్మెడ్డి., కార్యదర్శి సతీష్ వాగ్వాదానికి దిగారు.

2లో





## విధి ఆడిన ఆటలో రెండు కుటుంబాల్లో

# విషాదం..

ప్రమాదవశాత్తు కోనేరులో పడి ముగ్గురు చిన్నారులు మృతి

అల్లారుముద్దుగా ఆడాల్సిన పిల్లలు మృత్యువు ఒడిలోకి

మేడిపల్లి, ప్రభాతవార్త : దైవ దర్శనానికి వెళ్లి దేవుని సన్నిధానంలో ఆనందంగా గడుపుదామన్న క్రమంలో విధి ఆడిన ఆటలో రెండు కుటుంబాల్లో విషాదం నెలకొంది. మేడిపల్లి మండలంలోని కొండపూర్ గ్రామంలో ఒక పాపతో పాటు ఇద్దరు చిన్నారులు ప్రమాదవశాత్తు కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు. కొండాపూర్ గ్రామానికి చెందిన మనవిత్ (13), మనస్విని (11), షర్వింద్ (7) అనే ముగ్గురు చిన్నారులు కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ శివారులోని శివగంగ ఆలయంకు చేరుకున్నారు.







# కేంద్రీయ విద్యాలయం ఎక్కడ !

స్థల కేటాయింపులో వివాదం

విద్యాలయం ఏర్పాటుకు ఎవరి వైఖరి వారిదే

చల్ గల్‌లో ఏర్పాటు చేయడానికి ఎంపీ అరవింద్ ఉత్సాహం

నర్సింగాపూర్‌లో ఏర్పాటుకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్

ప్రభుత్వం నుండి 6 ఎకరాల భూమి అనుమతులు

ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై మండిపడుతున్న ఎంపీ ధర్మపురి అరవింద్

ఇప్పటికే ఒక సంవత్సరం వృధా

జూన్ నెల దాటితే మరో సంవత్సరం వృధా

చల్ గల్ ఏర్పాటు చేయాలని ఎంపీ అరవిందు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ

ఇద్దరు నాయకుల మధ్య భేదాభిప్రాయాలతో ఈ సంవత్సరం ప్రారంభం అయితదా లేదా వేచి చూడాల్సిందే

రెండవ సంవత్సరం కూడా విద్యార్థులు నష్టపోతారా..

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కేంద్ర ప్రభుత్వం జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేయబోతున్న కేంద్రీయ విద్యాలయం కి భూ టాయింపులో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య సమన్వయం కుదరకపోవడంతో ఇద్దరీ మధ్య మాటలు యుద్ధం కొనసాగుతుంది. జగిత్యాల జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకురాగా ఈ విద్యాలయాన్ని మొదట చల్ గల్ వాలంతరి భూమిలో ఏర్పాటు చేయాలని నిజాంబాద్ ఎంపీ అరవిందు కోరారు. కాగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కి చల్ గల్ మెయిన్ రోడ్డు ప్రాంతంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని అంతేకాకుండా అంతర్గామ గ్రామ సమీపంలో తన వ్యవసాయ భూముల వద్ద కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రయత్నం చేస్తున్నాడని నిజాంబాద్ ఎంపీ అరవింద్ ఆ ప్రాంతంలో వద్దని గట్టిగా డిమాండ్ చేశాడు. అంతేకాకుండా ఇట్టి విషయంపై నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ గతంలో అనేకమార్లు చల్ గల్ వాలాంతరి లోనే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గ్రామం పక్కన తన సొంత భూముల వద్ద ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నాడని ఇది సమంజసం కాదని పేర్కొన్నాడు. కేంద్ర విద్యాలయం పై ఏర్పాటుకు ఇద్దరు మధ్యన భూమీ కేటాయింపు విషయం లో సంవత్సరం గడిచిపోయింది. మళ్లీ కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి తెరపైకి తెచ్చింది. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి భోగ శ్రావణి ఈనెల 18న నిజాంబాద్ ఎంపీ అరవింద్ జగిత్యాల తాసిల్ చౌరస్తాలో ధర్మదీక్ష చేపడతానని ప్రకటించడం పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో రెండు రోజుల ముందు జగిత్యాల తాసిల్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టి ధర్నా తీవ్ర ఉధృతం కావడం బిజెపి నాయకులు అరెస్టు చేయడం తో ఎంపీ అరవింద్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తూ పలువురుపై మండిపడ్డాడు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ రెండు రోజుల ముందే చల్ గల్ లో ఏర్పాటు చేయడానికి రెండు ఎకరాల స్థలం ప్రభుత్వం కేటాయించినట్టు లేక తెచ్చాడు.. తప్పనిసరిగా కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేస్తే 5 నుండి 10 ఎకరాల భూమి ని కేటాయించాలి, కానీ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చలిగాల్ లో కేంద్రీయ విద్యాలయానికి రెండు ఎకరాల స్థలం కేటాయించినట్లు ప్రభుత్వం వద్ద నుండి లేక తెచ్చారు దీంతో కోపోద్రిక్తులైన నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఎట్టి పరిస్థితులలో ఎంత ఆలస్యమైన చలిగల్ ప్రాంతంలోనే కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేస్తానని హామీ ఇస్తున్నాడు. ప్రస్తుతం ప్రతిపాదించిన స్థలం సరిపోకపోవడంతో, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రత్యామ్నాయంగా నర్సింగపూర్ శివారులో ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని ప్రభుత్వానికి ప్రతిపాదించారు. గతంలో జిల్లాలోని అన్ని ప్రాంతాల వారికి అందుబాటులో ఉంటుందనే ఉద్దేశంతో చల్ గల్ సమీపంలోని వాలంతారీ వ్యవసాయ క్షేత్రంలో 5 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని డాక్టర్ సంజయ్ కుమార్ భావించారు. అయితే, వాలంతారీ శాఖ స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ కావడంతో, ఆ శాఖ అధికారులు కేవలం 2 ఎకరాలు మాత్రమే ఇచ్చేందుకు మొగ్గు చూపుతున్నారు. కేంద్రీయ విద్యాలయం వంటి భారీ విద్యా సంస్థకు, భవిష్యత్తులో పెరిగే విద్యార్థుల సంఖ్యను క్రీడా మైదానాల అవసరాలను పరిగణనలోకి తీసుకుంటే ఈ రెండు ఎకరాల స్థలం ఏమాత్రం సరిపోదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించారు. జగిత్యాల మండల పరిధిలోని నర్సింగపూర్ గ్రామ శివారులో ఉన్న సర్వే నెంబర్ 437లోని 6 ఎకరాల ప్రభుత్వ భూమి విద్యాలయ నిర్మాణానికి అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సదరు భూమిని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించాలని కోరుతూ సంబంధిత అధికారులకు విన్నవించారు. ఈ భూమి కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, ఆ వివరాలను కేంద్రీయ విద్యాలయ ఉన్నతాధికారులకు నివేదించాలని, తద్వారా నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కలెక్టర్ ను కోరారు. కాగా గత సంవత్సరంలోనే కేంద్ర విద్యాలయం ఏర్పాటు చేయాల్సి ఉండగా ఎంపీ ధర్మపురి అరవింద్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్యన భూమి విషయంలో విద్యాలయం ఏర్పాటులో ఘర్షణ చేసుకోవడంతో సంవత్సరం ఆలస్యం ఐన విషయం అందరికీ తెలిసిందే .ఈ రెండవ సంవత్సరం కూడా ఇద్దరు ప్రజా ప్రతినిధులు ఎంపీ అరవింద్ చల్ గల్ వాలాంతరి లోనే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నర్సంగాపూర్ లో 6 ఎకరాల అనుమతి తే చ్చానని ఘర్షణ పడడం తో కేంద్రీయ విద్యాలయం ఎక్కడ ఏర్పాటు చేస్తారని విద్యార్థులు వేసి చూస్తున్నారు. అంతేకాకుండా నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చల్ గల్ వాలాంతరి లోనే కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని నర్సింగాపూర్ ప్రాంతంలో ఏర్పాటు చేయవద్దని విద్యార్థులకు దూరమవుతుందని ఆ ప్రాంతంలో చెత్త వేస్తున్నారని విద్యార్థులకు ఆ సౌకర్యంగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. కాగా ఇద్దరు మదిన సమన్వయ లోపంతోఇప్పటికే ఒక సంవత్సరం వృధా అయిందని ఎంపీ అరవింద్ చల్ గల్ వాలాంతరి లోనే ఏర్పాటు చేయాలని, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నర్సింగా పూర్ ప్రాంతంలో 6 ఎకరాల ప్రభుత్వ భూమి అనుమతులు తెచ్చాడు ఇప్పటికైనా ఇద్దరి మధ్యన సమన్వయం కుదురాల్సి ఉంది. ఒకవేళ భూకై టైం లో ఆలస్యం అయితే జూన్ మాసంలోపు అడ్మిషన్లు కాకపోతే మళ్ళీ రెండవ సంవత్సరం కూడా కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కాదు. కాగా వెంటనే ఇద్దరి సమన్వయంతో ఎక్కడో కాడ ఏర్పాటు చేసి ఈ సంవత్సరం కేంద్రీయ విద్యాలయం ప్రారంభించి అడ్మిషన్లు తీసుకో వాల నువిద్యార్థులు కోరుతున్నారు. కేంద్రీయ విద్యాలయం ఆలస్యమైన చల్ గల్ లోనే ఏర్పాటు చేస్తా నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరంలోనే కేంద్ర విద్యాలయం జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేసుకోవాలని అనుమతులు ఇవ్వగా చల్ గల్ ప్రాంతంలో వాలంత రీ భూమి లో ఏర్పాటు చేస్తామని పరిశీలించగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన కోసం అంతర్గం ప్రాంతంలో తన భూముల సమీపంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడంతో ఆలస్యం కావడం చేత మొదటి సంవత్సరం ఏర్పాటు చేయలేక పోయామని ఇప్పుడు రెండో సంవత్సరంలో జూన్ లోపు భూమి కేటాయించి సంబంధిత ధ్రువపత్రాలు కేంద్రీయ విద్యాలయం అధికారులకు పంపిస్తే రెండో సంవత్సరం ప్రారంభం చేసుకోవచ్చు కానీ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మొదటి నుండి చలిగల్లు వద్దని తెలుపడంతో పాటు నేడు కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ఐదు నుండి 10 ఎకరాల స్థలం అవసరం ఉండగా ప్రభుత్వం నుండి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించు కురావడం సమంజసం కాదని కేంద్రీయ విద్యాలయాన్ని నర్సింగపూర్ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు లేఖ రాయడం ఎంతవరకు సమంజసం అని మండి పడ్డాడు. చల్ గల్ ప్రాంతంలో నీ వాలాంత రిలో ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశానన్నాడునర్సింగాపూర్ ప్రాంతంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కు 6 ఎకరాల భూమి అనుమతి తెచ్చిన. సంజయ్ కుమార్ ఎమ్మెల్యే జగిత్యాజగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేయబోతున్న కేంద్రీయ విద్యాలయాన్ని జగిత్యాల చలుగల్ వాలంటరీ రరిచర్చ్ ఇన్స్టిట్యూట్ అని అనుమతులు తీసుకోవడం చాలా కష్టంగా ఉంటుందని ఆ భూమి తీసుకుంటే డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని ఇంకా ఆలస్యం జరగకూడదని ఉద్దేశంతో నర్సింగాపూర్ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని దీనికి 6 ఎకరాల భూమిని ప్రభుత్వం నుండి అనుమతి తెచ్చానని , సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ కు లేఖ రాయడంతో పాటు, కేంద్రీయ విద్యాలయ అధికారులకు సమాచారం అందజేయాలని లేఖలో పేర్కొనడంతోపాటు త్వరగా పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు.



# తగ్గేదేలే..!

పింఛన్ కోసం ఆగని పన్ను వసూళ్లు

రెండో రోజు కొనసాగిన ఇంటి పన్ను వసూళ్ల పర్వం

పట్టించుకోని ఉన్నతాధికారులు

ఇబ్బంది పడిన వృద్ధులు, వికలాంగులు

మామిడిపల్లిలో మారని పంచాయతీ కార్యదర్శి తీరు

ఖచ్చితంగా వసూళ్లు చేస్తామని తేల్చిచెప్పిన సర్పంచ్ లక్ష్మారెడ్డి

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** పింఛన్ డబ్బులు తీసుకోవాలంటే ముందుగా ఇంటి పన్ను చెల్లించాలని ఒత్తిడి చేస్తూ మామిడిపల్లి గ్రామంలో రెండో రోజు కూడా పన్ను వసూళ్ల పర్వం కొనసాగింది. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ గ్రామ పంచాయతీ కార్యదర్శి ముదాం సతీష్ తమ వైఖరిలో మార్పు లేకపోవడంతో గ్రామంలో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇంటి పన్ను చెల్లించిన వారికే ఆధార్ వెరిఫికేషన్ చేస్తామని వెల్లడించడంతో పలువురు లబ్ధిదారులు దుఖం సాగరంతో ఇంటిముఖం పట్టగా పలువురు సర్పంచ్ పన్నాల లకార్మెడ్డి., కార్యదర్శి సతీష్ వాగ్వాదానికి దిగారు. జిల్లాలో, మండలంలో ఎక్కడ లేని విధంగా నిబంధనలకు విరుద్ధంగా ఇంటిపన్ను వసూలు చేస్తున్నారని పింఛన్‌దారులు మండిపడ్డారు. ఇంటి పన్ను చెల్లించకపోతే వెరిఫికేషన్ చేయబోమని, పింఛన్ నిలిపివేతకు కూడా వెనుకాడమని హెచ్చరిస్తున్నారని ఆరోపించారు. దీంతో బతుకుదెరువు కోసం ప్రభుత్వం ఇచ్చే పింఛన్ పైనే ఆధారపడుతున్న వృద్ధులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇక కొంతమంది వికలాంగులు, మంచానికే పరిమితమైన వృద్ధులు కూడా కుటుంబ సభ్యుల సాయంతో పంచాయతీ కార్యాలయానికి రావాల్సి వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. పింఛన్ కోసం వస్తే పన్ను కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు. డబ్బుల్లేక ఇబ్బందులు పడుతున్నాం అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. మరోవైపు సర్పంచ్ పన్నాల లకార్మెడ్డి తాము పంచాయతీ కార్మికుల కోసం ఇంటి పన్నును ఖచ్చితంగా వసూలు చేస్తాం. ఎవరైనా సరే ఇంటిపన్ను కడితేనే ఆధార్ వెరిఫికేషన్ చేస్తామని గ్రామస్తుల పైకి అగ్రహం వ్యక్తం చేశారు. ఇది కాకుండా 202526 సంవత్సరానికి గాను ఇంటి పన్ను కట్టిన పలువురు గ్రామస్థులను సైతం 2027 ఆర్థిక సంవత్సరం వరకు ఇంటిపన్ను కడితేనే ప్రభుత్వం నుండి ఫించన్ ఇస్తామని మండిపడ్డారు. దీంతో కోపోద్రుక్తులైన పింఛన్ దారులు గ్రామపంచాయతీ ఆవరణలోనే వాగ్వాదానికి దిగారు. ఈ విషయంపై ఎంపీడీవో స్నిగ్ధ వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి సతీష్‌ను పన్ను వసూళ్లు చేయవద్దని హెచ్చరించామని, అలాగే కొనసాగితే చర్యలు తప్పవని చెప్పారు. ఇక జిల్లాలో వృద్ధులు, వికలాంగులను ఇంటి పన్ను విషయంలో ఇబ్బందులకు గురిచేస్తున్న జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు తీవ్ర మండిపడుతున్నారు. తమ గోడు ఎవ్వరికి చెప్పుకునేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## విధి ఆడిన ఆటలో

# రెండు కుటుంబాల్లో విషాదం

ప్రమాదవశాత్తు కోనేరులో పడి ముగ్గురు చిన్నారులు మృతి

అల్లారుముద్దుగా ఆడాల్సిన పిల్లలు మృత్యువు ఒడిలోకి

**మేడిపల్లి, ప్రభాతవార్త :** దైవ దర్శనానికి వెళ్లి దేవుని సన్నిధానంలో ఆనందంగా గడుపుదామన్న క్రమంలో విధి ఆడిన ఆటలో రెండు కుటుంబాల్లో విషాదం నెలకొంది. మేడిపల్లి మండలంలోని కొండపూర్ గ్రామంలో ఒక పాపతో పాటు ఇద్దరు చిన్నారులు ప్రమాదవశాత్తు కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు. కొండాపూర్ గ్రామానికి చెందిన మనవిత్ (13), మనస్విని (11), షర్విండ్ (7) అనే ముగ్గురు చిన్నారులు కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ శివారులోని శివగంగ ఆలయంకు చేరుకున్నారు. తల్లిదండ్రులు వారి పనిలో నిమగ్నమై ఉండగా ముగ్గురు పిల్లలు ఆలయం సమీపంలో గల కోనేరు పరిసర ప్రాంతంలో ఆడుకోవడానికి వెళ్లారు. ఈ క్రమంలో గ్రామంలోని కోనేరు సమీపంలోకి వెళ్లిన చిన్నారులు ప్రమాదవశాత్తు అందులో పడిపోయారు. లోతు ఎక్కువగా ఉండటంతో నీటి నుంచి బయటకు రాలేక ఊపిరాడక ముగ్గురూ నీటిలోనే ప్రాణాలు విడిచారు. చిన్నారులు కోనేరులో పడిపోయిన విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు గాలించి చిన్నారుల మృతదేహాలను వెలికితీశారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. ముక్కుపచ్చలారని చిన్నారులు మిగతా జీవులుగా మారడంతో ఆ కుటుంబాల తల్లిదండ్రులు, బంధువులు విలపించిన తీరుతో గ్రామస్తులు కంటతడిపెట్టారు. ప్రమాదవశాత్తు కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయిన చిన్నారుల మరణం నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది. చిన్నారుల నవ్వులు ఒక్క క్షణంలో మూగబోగా ఆ బాధను మాటల్లో చెప్పలేకుండా పోయింది. జరిగిన ప్రమాదం ఒక క్షణం మాత్రమే అయినప్పటికీ ఆ చిన్నారుల తల్లిదండ్రుల కన్నీళ్లు జీవితాంతం ఆగవని, ఒక్క క్షణం జాగ్రత్త ఉంటే.. రెండు కుటుంబాల్లో ఈ రోజు విషాదం ఉండేది కాదని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.



# భూసారాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట ఎంతో దోహదం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లిలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీని ప్రారంభించిన విప్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు బుధవారం ప్రారంభించారు. ముందస్తు ఖరీఫ్ సీజన్ సన్నాహకాల్లో భాగంగా రైతులకు సబ్సిడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలను ఆయన స్వయంగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. రైతాంగం రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, భూసారాన్ని పెంచుకునేందుకు పచ్చిరొట్ట ఎరువుల సాగు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. జీలుగ, జనుము వంటి పచ్చిరొట్ట పంటలను సాగు చేయడం ద్వారా భూమికి నత్రజని అంది, తదుపరి వేసే ప్రధాన పంటల్లో నాణ్యమైన దిగుబడులు



వస్తాయని రైతులకు సూచించారు. ప్రభుత్వం ద్వారా రైతులకు అందుతున్న సబ్సిడీ విత్తనాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్, వ్యవసాయ శాఖ అధికారి నాగర్జునతోపాటు మార్కెట్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులున్నారు.

# సేవా పథంలో నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్

తెలుకుంటలో ఘనంగా చీరల పంపిణీ

సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్న ఫౌండేషన్

గ్రామీణ సంక్షేమమే ధ్యేయంగా సర్పంచ్ పాలన

నాంపల్లి స్వామి,సర్పంచ్ సంపత్ కుమార్‌పై సర్వత్రా ప్రశంసలు

**జూలపల్లి,ప్రభాతవార్త:**




పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.గ్రామీణ మహిళల సంక్షేమమే ధ్యేయంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాంపల్లి ఫౌండేషన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి,గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై స్వహస్తాలతో మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని,వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని




పునరుద్ఘాటించారు.కేవలం పండుగలు, పబ్బాలకే పరిమితం కాకుండా నిరంతరం పేద ప్రజల అవసరాలను తీర్చడమే చంద్రమ్మ ఫౌండేషన్ ముఖ్య ఆశయమని స్వామి , సంపత్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.అదే సమయంలో, గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న తెలుకుంట గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ నాయకత్వాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు.సర్పంచ్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో తెలుకుంట గ్రామం మౌలిక వసతుల కల్పన,పచ్చదనం, పరిశుభ్రత వంటి అన్ని రంగాలలో ఊహించని రీతిలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని వక్తలు కొనియాడారు.గ్రామ ప్రజల సహకారం,యువత ప్రోత్సాహంతోనే తెలుకుంటను మండలంలోనే నంబర్ వన్ గ్రామంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నానని,భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను గ్రామ ప్రజల చెంతకు చేరుస్తానని హామీ ఇచ్చారు.ఫౌండేషన్ నిర్వాహకుల ఉదారతను,సర్పంచ్ సేవా నిరతిని గ్రామ ప్రజలు,లబ్ధిదారులైన మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి,గ్రామ పాలకవర్గం సభ్యులు,మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంటల్లో చిక్కుకున్న లారీ..

తృటిలో తప్పిన పెను ప్రమాదం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని రైస్‌మిల్లుల సమీపంలో మట్టి లోడ్‌తో వెళ్తున్న ఓ లారీలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో కలకలం రేగింది. తీవ్ర ఎండల ప్రభావంతో ఇంజన్ అధికంగా వేడెక్కడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు భావిస్తున్నారు. ఈ ఘటనలో డ్రైవర్, క్లీనర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది.వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ వైపు మట్టి లోడ్‌తో వెళ్తున్న లారీలో ఒక్కసారిగా పొగలు రావడంతో డ్రైవర్ అప్రమత్తమయ్యాడు. కొద్ది క్షణాల్లోనే మంటలు వ్యాపిస్తుండటాన్ని గమనించిన డ్రైవర్, క్లీనర్ వెంటనే వాహనం నుంచి బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. మంటలు వేగంగా వ్యాపించడంతో లారీ క్యాబిన్ పూర్తిగా దగ్ధమైంది.సమీపంలోని రైస్‌మిల్లుల కార్మికులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అయితే ఎండ తీవ్రతతో పాటు మంటలు భారీగా ఎగిసిపడటంతో వాటిని అదుపులోకి తీసుకురావడం కష్టంగా మారింది.సమాచారం అందుకున్న సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని స్థానికుల సహకారంతో మంటలను అదుపులోకి తెప్పించారు. అనంతరం రహదారిపై నిలిచిపోయిన లారీని పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**ధర్మపురి,ప్రభాతవార్త**



ధర్మపురి పట్టణానికి చెందిన కట్కం శంకర్ (65) అనే వ్యక్తి విద్యుత్ షాక్ కు గురై మరణించాడు. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి.శంకర్ తన వ్యవసాయ పనుల కోసం బుధవారం ఉదయం కొత్త కొరండ్లపల్లె కు వెళ్లాడు. పొలం వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మరణించాడు.

## వడదెబ్బతో మహిళ మృతి

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని వట్టిమల్ల గొల్లపల్లి గ్రామంలో ఎరగడ్డం లచ్చవ్వ (56) అనే మహిళ వడదెబ్బ తగిలి మృతిచెందింది. రోజు వారి పనుల నిమిత్తం లచ్చవ్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి పనుల నిమిత్తం వెళ్లి ఇంటికి వచ్చింది. ఇదే క్రమంలో ఇంటికి వచ్చి ఒక్కసారిగా కుప్పకూలడంతో గమనించిన కుటుంబ సభ్యులు దవాఖనకు తరలించే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికి లచ్చవ్వ మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతురాలికి భర్త లచ్చిరెడ్డి, నలుగురు కుమార్తెలు ఉండగా వారికి వివాహం అయింది. అయితే బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ బొంగు ఆమని కోరారు.

# నేరాలు-దారుణాలు

## దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్ట్

ప్రభాత వార్త కోనరావుపేట




వరుస దేవాలయ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి బంగారు పుస్తెలు, వెండి కళ్ళు, నగదు రూ.2,000, కార్ జాకీ, స్పీకర్లు స్వాధీనం చేసుకున్నట్లు చందుర్తి సర్కిల్ సి.ఐ రవీందర్ తెలిపారు.అరెస్టైన నిందితుడు మోకినపల్లి బాబు, తండ్రి దేవయ్య, వయస్సు 36 సంవత్సరాలు, కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన వ్యక్తి అని పోలీసులు వెల్లడించారు. జల్సాలకు అలవాటు పడి సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని భావించిన అతడు చందుర్తి సర్కిల్ పరిధిలోని పలు దేవాలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడ్డాడని తెలిపారు.సుద్దాల ఎల్లమ్మ దేవాలయం, కొలనూరు ఎల్లమ్మ దేవాలయం, నిజామాబాద్ పెద్దమ్మ దేవాలయం, కొండాపూర్ పెద్దమ్మ దేవాలయం, భూక్యారెడ్డి తండా జగదాంబ దేవాలయం, రామన్నపేట దాసాంజనేయ దేవాలయం, రుద్రంగి మండలం మడేలయ్య దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించినట్లు సి.ఐ పేర్కొన్నారు. మొత్తం నిందితుడిపై చందుర్తి సర్కిల్ పరిధిలో ఏడు కేసులు నమోదైనట్లు తెలిపారు.దొంగిలించిన వస్తువులను వేములవాడలో విక్రయించేందుకు వెళ్తుండగా పల్లిమక్త గ్రామ శివారులో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను చూసి పరారయ్యేందుకు ప్రయత్నించాడని తెలిపారు.వెంటనే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనాల విషయం వెలుగులోకి వచ్చిందన్నారు.నిందితుడి వద్ద నుంచి సుద్దాల ఎల్లమ్మ దేవాలయంలో దొంగిలించిన రెండు స్పీకర్లు, ఒక కార్ జాకీ, బంగారు పుస్తెలు, నగదు రూ.2,000తో పాటు నిజామాబాద్ పెద్దమ్మ దేవాలయంలో దొంగిలించిన వెండి కళ్ళును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన కొనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి, పోలీస్ కానిస్టేబుళ్లు విశాల్, జగన్, నాగరాజులను సి.ఐ అభినందించారు.

## ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య

**ధర్మపురి,ప్రభాతవార్త.**



జీవితంపై విరక్తి చెందిన ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ధర్మపురి మండలం బోదరి నక్కల చెరువు గూడెంలో బుధవారం చోటుచేసుకుంది.ఎస్ఐ మహేష్ తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. బోదరి నక్కల చెరువు గూడెంకు చెందిన మారినేని లచ్చన్న రెండవ కూతురు మారినేని రమ్య ఇంటర్మీడియట్ మద్యలో చదువు మానేసి, ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ వచ్చింది. గత ఆరు నెలల క్రితం ఉద్యోగం సైతం మానేసి ఇంటి వద్దనే ఉంటుంది. కొన్ని నెలల నుండి ఎవరితో మాట్లాడకుండా ఒంటరిగా ఉంటుంది. బుధవారం ఉదయం 8 గం.కు ఇంట్లో ఎవరి లేని సమయంలో తమ నివాసానికి సమీపంలో గల వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి లచ్చన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పొలంలో మృతిచెందిన రైతు

గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యుల నిర్ధారణ



**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొలపూరి సురేష్ (39) అనుమానాస్పద స్థితిలో వ్యవసాయ పొలం సమీపంలో మృతిచెందిన ఘటన కలకలం రేపింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి తండ్రి కొలపూరి రాజయ్య తెలిపిన వివరాల ప్రకారం సురేష్ మే 19న సాయంత్రం వ్యవసాయ పొలం వద్ద కొంతసేపు ఉంటానని, ఆవు పాలు పితికి అద్దె ఇంటికి వెళ్తానని చెప్పి వెళ్లినట్లు తెలిపారు. అనంతరం మే 20న ఉదయం పొలం సమీపంలో తన కుమారుడు మృతదేహంగా కనిపించాడని నుదిటిపై, కుడికాలి వేళ్ల వద్ద గాయాలు ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న కొడిమ్యాల పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం వైద్యులు గుండెపోటు కారణంగానే సురేష్ మృతి చెందినట్లు నిర్ధారించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కొడిమ్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తాం

**కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు**

**గుర్తింపు పొందిన పార్టీలు బిఎల్ఎలను నియమించాలి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: మే 20, ప్రభాతవార్త:**
స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా చేపడతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో చేపట్టనున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు.

**జూన్ 25 నుంచి ప్రక్రియ ప్రారంభం**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 25 నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓలు) ఓటర్ల వివరాల కోసం ఇంటింటికి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని చెప్పారు. ఓటర్లు నింపిన ఫారాలను జూలై 24 వరకు సేకరిస్తామని, అలాగే ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా సమర్పించవచ్చని వివరించారు.వివరాల పరిశీలన అనంతరం జూలై 31న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ జాబితాను ప్రచురిస్తామన్నారు. డ్రాఫ్ట్ జాబితాలో పేరు లేని ఓటర్లు తగిన ఆధారాలతో సంబంధిత ఫారం నింపి ధ్రువీకరణతో ఈఆర్ఓను సంప్రదించవచ్చని సూచించారు. డ్రాఫ్ట్ జాబితాపై అభ్యంతరాలు



ఉంటే కూడా తెలియజేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. చివరగా అక్టోబర్ 1న తుది ఎలక్టోరల్ రోల్ జాబితాను ప్రదర్శిస్తామని వెల్లడించారు.బిఎల్ఎల నియామకంపై దృష్టి ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత కోసం ప్రతి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ తరపున బూత్ లెవెల్ ఏజెంట్లను (బిఎల్ఎలు) నియమించాలని కలెక్టర్ కోరారు. అర్హులైన ఏ ఒక్క నిజమైన ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. రాజకీయ పార్టీ ప్రతినిధులకు నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆయన సూచించారు.అనంతరం తహసిల్దార్లు, అధికారులతో కూడా కలెక్టర్ సమావేశమై ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఏఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఖానాపూర్ ఈఆర్ఓ గంగాధర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన

**వేములవాడ, ప్రభాతవార్త:**



ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రత చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని వేములవాడ పోలీసులు తెలిపారు. వేములవాడ పట్టణంలోని కిరాణా, పాన్ షాప్స్, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు నార్కోటిక్ డాగ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

## రైతులను నిలువునా దోచుకుంటున్న కాంగ్రెస్

**తాహశిల్దార్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నేతలు**

**బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి**

**మానకొండూరు, ప్రభాతవార్త:**మండలంలోని ధాన్యం కొనుగోలు



కేంద్రాల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, ఖితాలుఖి ఖితరగుఖి ఖిలికేటగిరిఖి పేరుతో సాగుతున్న దోపిడీని అరికట్టాలని రైతులను నిలువున కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందని మానకొండూరు బిజెపి మండలం అధ్యక్షుడు కంది రాజిరెడ్డి అన్నారు. వర్ష సూచన ఉన్నందున కొనుగోళ్లను తక్షణమే పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ మండల ఆధ్వర్యంలో మండల తాహ సిల్దార్ విజయ్ కుమార్ కు వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా కందిరాజిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి రైతులు నెల రోజులుగా పడిగాపులు కాస్తూ తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, ప్రణాళికా లోపం కారణంగా కొనుగోళ్ల సకాలంలో పూర్తి కాకపోవడంతో విసిగిపోయిన రైతాంగం రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్ల, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించకుంటే రైతుల పక్షాన పెద్ద ఎత్తున బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శీలం కుమార్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణ చారి,మండల ఉపాధ్యక్షులుపోచంపల్లి శ్రీనివాస్, ఆరెల్లి శ్రీహరి, మండల కార్యదర్శి కోలా శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గాడి చర్ల భూమయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు కొండ్ర వరప్రసాద్, నాయకులు మాచర్ల కోటేశ్వర్ మాదాస్ కుమార్,అంతోజు రమేష్ పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను పకడ్బందీగా చేపట్టాలి

**-కలెక్టర్ కుమార్ దీపక్**

**జైపూర్, మే 20, ప్రభాతవార్త:**



వరి ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం రామారావుపేట లో గల రైస్ మిల్, కోటపల్లి మండలం సర్వాయిపేటలో గల గోదాం, వేమనపల్లి మండల కేంద్రంలో గల గోదాములను సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, తరలింపు ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. రైస్ మిల్లుల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలనుండి వచ్చిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, ఇందుకు అవసరమైన హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో త్వరగా సాధించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. లారీల యజమానులు ధాన్యం తరలింపులో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని, తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేయాలి

**కలెక్టర్ కె హరిత, ఎమ్మెల్సీ దండే విట్టల్**

**ఆసిఫాబాద్, మే 20, ప్రభాతవార్త:**
జిల్లాలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కె హరిత అన్నారు. బుధవారం కాగజ్ నగర్ పట్టణంలోని పలు వార్డులను ఉమ్మడి జిల్లా ఎం ఎల్ సి దండె విఠల్, అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం డెవిడ్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి ఎన్ ప్రకాష్ రావు, తో కలిసి కలెక్టర్ సందర్శించారు. స్థానిక నాలుగు ,పదహారు వార్డులలో నిర్మాణంలో ఉన్న పలు ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడుతలో మజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. కాగజ్ నగర్ మున్సి పాలిటికి మజురైన ఇండ్ల నిర్మాణాలు నాణ్యతతో జరిగేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు పర్య వేక్షించాలన్నారు. లబ్దిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేసుకునేలా అధికారులు సమన్వయంతో పని చేయలన్నారు. వచ్చే నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి కి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అర్హులైన లబ్దిదారులకు ఇల్లు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమములో మున్సి పల్ అధికారులు గృహ నిర్మాణ శాఖ అధికారులు, కౌన్సిలర్లు , కాలనీ వాసులు లబ్దిదారులు పాల్గొన్నారు



## ర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్.ఐ.ఆర్. లక్ష్యం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా,సమర్థ వంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజ కీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో నిర్వహించిన ఎసఐఆర్ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 సంవత్సరాల తర్వాత ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2002లో ఎసఐఆర్ కార్యక్రమం నిర్వహించారని పేర్కొన్నారు. అక్టోబర్ 1, 2026ను ప్రమాణిక తేదీగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన వారు, డూప్లికేట్ ఓట్ల తొలగింపు కూడా ఈ ప్రక్రియలో భాగమని చెప్పారు. ప్రస్తుత ఓటర్ల జాబితాను 2002 నాటి ఎసఐఆర్ ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేస్తున్నామని తెలిపారు.

## గ్రామాల్లోకి అనుమానాస్పద వ్యక్తులను రానీయొద్దు

**అప్రమత్తంగా వ్యవహరించిన నిమ్మనపల్లి సర్పంచ్ వేల్పుల రమేష్‌కు పోలీసుల అభినందనలు**



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** గ్రామాల్లోకి అనుమానాస్పద వ్యక్తులను రానీయవద్దని, ప్లాస్టిక్ వస్తువుల ఆశకు లొంగి తెలియని వ్యక్తులకు పాత మొబైల్ ఫోన్లను అస్సలు ఇవ్వకూడదని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసులు ప్రజలను హెచ్చరించారు. పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో బుధవారం ఇళ్లకు తిరుగుతూ పాత మొబైల్ ఫోన్లకు బదులుగా ప్లాస్టిక్ వస్తువులు ఇస్తున్న కొంతమంది వ్యక్తులను గ్రామస్తుల సహకారంతో పట్టుకుని పోలీసులకు అప్పగించిన సర్పంచ్ వేల్పుల రమేష్‌ను పోలీస్ శాఖ తరఫున అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో కొందరు వ్యక్తులు ఇళ్ల వద్దకు వచ్చి పాత మొబైల్స్ సేకరిస్తూ, వాటికి బదులుగా ప్లాస్టిక్ సామగ్రి ఇస్తుండటంతో సర్పంచ్‌కు అనుమానం వచ్చింది. ఆయన వెంటనే స్పందించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే ఎఎస్ఐ తిరుపతి తన సిబ్బందితో కలిసి నిమ్మనపల్లి గ్రామానికి చేరుకున్నారు. పాత ఫోన్లు సేకరిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. పాత మొబైల్స్ సేకరణ పేరుతో తెరవెనుక పెద్ద ఎత్తున మోసాలు జరుగుతున్నాయని వెల్లడించారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేస్తామనడం హాస్యాస్పదం

**బిజెపి పట్టణ అధ్యక్షుడు దోనికెల నవీన్**

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:**

సీఎం రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తాననడం హాస్యాస్పదమని బీజేపీ మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. రాహుల్ గాంధీకి దేహం గురించి తెలుసు కానీ దేశం గురించి తెలియదని విమర్శించారు. ఎంపీ ధర్మపురి అరవింద్ నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం మంజూరైనప్పటికీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఐదు ఎకరాల భూమి కేటాయింపుపై రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని



కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతుండగా రాహుల్ గాంధీని ప్రధాని చేస్తామంటూ కలలు కనడం హాస్యాస్పదమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్, జుంగుల అనిల్ గౌడ్, మిట్టపల్లి కృష్ణమూర్తి, తోకల సత్యనారాయణ, మర్రి నర్సయ్య, గుంటుక హనుమాన్లు, కలాలి రాజిరెడ్డి, సంకు ప్రసాద్, పాసిగంటి శ్రీనివాస్, బత్తుల జగదీష్, రాంపల్లి రఘుపతి, గుండు ప్రభాకర్, భీమనాతి విజయ్ శేఖర్, నూనె క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పది లక్షల పరిహారం ఇవ్వాలి

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:**



ఉపాధి హామీ పనులు చేస్తూ వడదెబ్బతో మృతి చెందిన మృతురాలు అంకతి మల్లవ్వ కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం అందించాలని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. మండలంలోని వేములకుర్తి గ్రామంలో వడదెబ్బ తో మృతి చెందిన మల్లవ్వ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిద్రావస్థలో ఉందని అందుకు నిదర్శనం అధికారుల పనితీరేనని అన్నారు. వడదెబ్బతో మృతి చెందితే ఇప్పటికీ ఏ అధికారి కుటుంబానికి భరోసా కల్పించలేదని, ఉపాధి హామీ పనులు చేసేవారు నానా ఇక్కట్లు పడుతున్న సంబంధిత శాఖ అధికారులు పరిశీలించడం, భరోసా కల్పించడంలో విఫలమయ్యారన్నారు. కూలీలకు భరోసా కల్పించి, మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట ఎల్లాల దశరథ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, గుమ్మల గంగన్న, కంటం రమేష్, సున్నం సత్యం, పోతురాజు శివరాజం, ఆసతి పెదరాజం, గుమ్మల నరేష్, బోడ్డు గణేష్, మాలెపు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్

**పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి**

**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:**

మెట్‌పల్లి పట్టణంలో పలు అభివృద్ధి పనులతో పాటు వీధి కుక్కల నివారణ చర్యల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ కి మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి బుధవారం వినతి పత్రం అందజేశారు. పట్టణంలో పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కలెక్టర్ ని కోరారు. ఇటీవల వీధి కుక్కల సమస్య అధికమవుతున్న



నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు నునుగొండ నరేష్, పందిరి రమేష్, బత్తుల నరేష్,ఖాజా అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**– కరీంనగర్ రీజనల్ మేనేజర్ కత్తి శ్రీనివాస్**

**సైదాపూర్, ప్రభాత వార్త:**

తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను రైతులు, వ్యాపారులు, సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు కరీంనగర్ రిజనల్ మేనేజర్ కత్తి శ్రీనివాస్ పేర్కొన్నారు. సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు నూతనశాఖను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... వ్యవసాయం, వ్యాపారం, విద్య, గృహ నిర్మాణం, వాహనాల కొనుగోలుకు రుణ సదుపాయం, భీమా పథకాలు, ప్రభుత్వ సబ్సిడీ పథకాలు, రుణం సదుపాయం, ఇతర బ్యాంకు సేవలపై



ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ నాగేంద్ర, సీనీయర్ మేనేజర్ ఆపరేషన్స్ సుబ్బారావు, సీనియర్ మేనేజర్ బిజినెస్ వంశికృష్ణ, ఉప్పల్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ రాజు, వెన్కెపల్లి విశాల పరపతి సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ కొత్త తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు మ్యాకల స్వప్న, కందుల అనిత, వర్నే లావణ్య, మొలుగూరి చిరంజీవి, ఉప సర్పంచులు అందె రాకేష్, వెంగల రవి, రైతులు, వ్యాపారస్తులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

# ఎటువంటి నిబంధనలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**చందుర్తి : ప్రభాతవార్త**

రైతుల నుండి ఎటువంటి నిబంధనలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని మండల బిజెపి అధ్యక్షులు మొకిలే విజేందర్ అన్నారు. ధాన్యం కొనుగోలులో షరతులు విధించవద్దని బుధవారం డిప్యూటీ తాసిల్దార్ శ్రీలతకు బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వెంట



వెంటనే కొనుగోలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పత్తి పాక శ్రీనివాస్, చింత కుంట గంగాధర్, ఎగుమంటి శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, లింగ రావు, శంకర్, పెరుక రంజిత్, సిరికొండ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# 26వ వార్డులో పెన్షన్ ఫేస్ వెరిఫికేషన్ కార్యక్రమం

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:**



మెట్‌పల్లి పట్టణంలోని 26వ వార్డులో కౌన్సిలర్ బోడ్ల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం అరెకటికే సంఘ భవనంలో పెన్షన్ ఫేస్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరంపెన్షన్ పొందుతున్న వార్డు ప్రజలకు ఫేస్ వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహించారు, వికలాంగులు, వృద్ధాప్యంతో బాధపడుతున్న వారి ఇళ్లకు మున్సిపల్ సిబ్బంది వెళ్లి ప్రత్యేకంగా వెరిఫికేషన్ చేపట్టారు. అలాగే వికలాంగులు, వృద్ధాప్య పెన్షన్, ఒంటరి మహిళల పెన్షన్, బీడీ కార్మికుల పెన్షన్, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో 26వ వార్డు ఆఫీసర్ రాజశేఖర్, 24వ వార్డు కౌన్సిలర్ సుధాకర్ గౌడ్, ఆర్పీ ప్రశాంతి, ఏఎన్ఎమ్ సిబ్బంది,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికురాలికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సాయం

**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:**



మెట్‌పల్లి పట్టణంలో కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన మున్సిపల్ పారిశుధ్య కార్మికురాలు నేరెళ్ల స్వప్నను ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి తో కలిసి బుధవారం పరామర్శించారు. విధి నిర్వహణలో ఉన్న సమయంలో జరిగిన ఈ ఘటన పట్ల వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు స్వప్నకు ధైర్యం చెబుతూ, పూర్తిగా కోలుకునే వరకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. నిత్యావసర వస్తువులతో పాటు ధరించేందుకు చీరలను అందజేశారు. ఆమె త్వరగా కోలుకుని తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సూర్గి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భీమన్న ఆలయ హుండీ లెక్కింపు

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కాగా నగదు రూపంలో 83,09,269 రాగా, అదేవిధంగా మిశ్రమ బంగారం 23 గ్రాములు, మిశ్రమ వెండి 3కిలోల 900 గ్రాములు వచ్చినట్లు ఈవో రమాదేవి వెల్లడించారు. కరీంనగర్ ఏసీ కార్యాలయానికి చెందిన రాజమౌళి పర్యవేక్షణలో ఈ హుండీ లెక్కింపు జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, శివరామకృష్ణ భజనా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## గన్ని సంచుల కొరత నిరసిస్తూ రైతుల ధర్నా రాస్తారోకో

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గన్ని సంచుల కొరత నిరసిస్తూ రైతులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వం నిర్లక్ష్యయ వైఖరి పై బుధవారము రైతులు గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 15 రోజులు గడుస్తున్నా గన్ని సంచుల కొరత తూకంలో జాప్యంపై రైతులు మండిపడ్డారు. ఆరుగాలం కష్టించి పండించే రైతులపై ప్రభుత్వము నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గన్ని సంచులకై కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం జిల్లా కలెక్టర్ స్పందించి సమస్య పరిష్కరించాలని రైతులు రోడ్డుపై భీష్మించి



కూర్చున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై అనిల్ కుమార్ రైతులను శాంతింపజేసి వారి ఆందోళన విరమింపజేశారు.

## వెల్జీపూర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని వెల్జీ పూర్ గ్రామంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.కాత్యాయని కంటి దవాఖాన సిరిసిల్ల ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి సర్పంచ్ నాయిని నవీన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి ఉచిత శిబిరాలు నిర్వహిస్తామని సూచించారు.ఈ శిబిరంలో వైద్యులు గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు,కళ్లద్దాలు అందజేశారు.శస్త్రచికిత్స అవసరమైన వారిని గుర్తించి ఉన్నత వైద్యానికి సిఫార్సు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంకణాల శ్రావణి నరేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ గుండ వెంకటేశం,వార్డు బొజ్జ శ్రీనివాస్,సంగెపు వేణు,ముత్తవ్వ,దేశెట్టి కవిత,బొల్లారం ప్రసన్న కుమార్,వైద్య సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని తహసిల్దార్ కు వినతి



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరుతూ బిజెపి నాయకులు బుధవారము తహసిల్దార్ మారుతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పార్టీ ఆదేశాల మేరకు గంభీరావుపేట మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు చెమటను గౌరవించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంతో రోడ్డున పడేసిందని ఆరోపించారు. పడేసింది. రైతులు పండించిన ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలలో సరిపడా స్థలం లేక రైతులు మండుటెండలో రోడ్డుపై ధాన్యం ఆరబెట్టి కొనుగోలుకై పడి కాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. తక్షణం రైతుల సమస్యలు పరిష్కరించాల్సిందిగా వినతిపత్రంలో వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. వినతి సమర్పించిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి విగ్నేష్ గౌడ్, ఉపాధ్యక్షులు నర్సింలు, సర్పంచ్ పొన్నాల మహేష్, నాయకులు రాజేందర్ రెడ్డి సర్వోత్తమ్, దేవేందర్ గౌడ్, రవీందర్, దేవేందర్ యాదవ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు

## మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ కు సన్మానం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన బొమ్మ శ్రీరామ్ ను మండల మున్నూరు కాపు సంఘ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు.కరీంనగర్ క్యాంపు కార్యాలయములో కలిసి సత్కరించారు.మున్నూరు కాపు సమాజ అభివృద్ధి,సంక్షేమం మరింత ముందుకు సాగడానికి కృషి చేయాలనీ వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చల్ల నారాయణ,మాజీ ఎంపీటీసీ యాస తిరుపతి,సర్పంచ్ నాయిని నవీన్,మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,మండల ప్రచార కార్యదర్శి బత్తుల స్వామి పాల్గొన్నారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లాలో మెడికల్ షాపుల బంద్ పూర్తి సక్సెస్....

**సిరిసిల్ల బ్యూరో , మే 20, ప్రభాతవార్త**

కెమిస్టుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టిన మెడికల్ షాపుల బంద్ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఔషధ విక్రయదారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో బంద్ పూర్తిస్థాయిలో విజయవంతమైంది. సిరిసిల్ల పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 550 మెడికల్ షాపుల యాజమాన్యాలు తమ వ్యాపారాలను పూర్తిగా మూసివేసి ఈ నిరసనలో భాగస్వాములయ్యారు. కెమిస్టులు ఎదుర్కొంటున్న సుదీర్ఘ సమస్యలు, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కెమిస్ట్ భవన్‌లో జిల్లాలోని కెమిస్టులు, డ్రగ్గిస్టులు పెద్ద సంఖ్యలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలను తక్షణమే గుర్తించి, సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మరోవైపు, మెడికల్ షాపుల బంద్ కారణంగా ప్రజలకు, రోగులకు ఎలాంటి అత్యవసర ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. అన్ని ప్రధాన ఆసుపత్రులలో అత్యవసర మందులు (ఎమర్జెన్సీ మెడిసిన్స్) నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అత్యవసర వైద్య సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా మెడికల్ షాపుల యాజమాన్యాలు ప్రభుత్వానికి, ప్రజలకు పూర్తి స్థాయిలో సహకరించడంతో రోగులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోడ రవీందర్, కోశాధికారి శ్రీనివాస్, ప్రతినిధులు చేపూరి రాజేశం, చేపూరి బుచ్చయ్య, కనక రాజేశం, అల్లాడి శ్రీనివాస్, అల్లాడి గోపాల్, దేవదాసు తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ షాప్ ల బంద్ విజయవంతం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



ఆన్లైన్ అమ్మకాలు వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా తలపెట్టిన ఔషధ దుకాణాల బంద్ బుధవారం ఇల్లంతకుంట మండలంలో విజయవంతం అయింది.మండల అధ్యక్షులు సామ జలపతి రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు ఔషధ దుకాణదారులు బంద్ పాటించారు.ఆన్లైన్లో విక్రయిస్తున్న ఔషధాల ను నియంత్రించి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఔషధ దుకాణాలు బంద్ లో పాల్గొన్నాయి.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు కాసారపు హరీష్, సభ్యులు నవీన్, దుద్దెడ రాజు,నారెడ్డి మహేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,ప్రశాంత్,ప్రభాకర్ రెడ్డి, పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త

## నరసింహస్వామి ఆలయంలో చోరీకి పాల్పడ వ్యక్తి రిమాండ్



**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చోరీకి పాల్పడ్డ వ్యక్తిని తంగళ్ళపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.ఈ మేరకు సిరిసిల్ల రూరల్ సిఐ నాగేశ్వరరావు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ఒంగోలు జిల్లా పోర్సిపాడు మండలం మ్యాదరమెట్ల గ్రామానికి చెందిన చైతన్య మణికంఠ అనే వ్యక్తి ప్రస్తుతం వేములవాడ పరిధిలోని తెలుకుంట ఇంద్రనగర్ గ్రామం (అగ్రహారం) లో ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు.చైతన్య మణికంఠ కూలి పని వచ్చే డబ్బులు తన యొక్క జల్సాలకు సరిపోకపోవడంతో దొంగతనం చేసి డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు.గతంలో కూడా బోయినపల్లి ,జమ్మికుంట ఏరియాలలో దేవాలయాల్లో దొంగతనం చేసి పోలీసు వారికి దొరికి జైలు జీవితం కూడా గడిపాడు.అయినా కూడ చైతన్య మణికంఠ లో ఎలాంటి మార్పు రాకుండా మళ్ళీ దొంగతనం చేయాలని నిర్ణయనిచుకొని తన దగ్గరి బంధువులైన బోదాసు యాదగిరి,తండ్రి రాములు గ్రామం బస్వాపూర్ మండలం కొహెడ, కొమిరె శ్రీను,తండ్రి వెంకటయ్య, గ్రామం బద్ది పడగ,మండలం నంగునూరు, వారితో కలిసి ఒక ముఠాగా ఏర్పడి దొంగతనం చేయాలని నిర్ణయించుకొని తేదీ:21012026 రోజున మధ్యాహ్నం సమయంలో ముగ్గురు ద్విచక్ర వాహనంపై తంగళ్ళపల్లి గ్రామానికి వచ్చి ఊరిలో ఏదైనా దొంగతనం చేయడానికి రెక్కీ చేయగా, గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం చూసి గుడిలో దొంగతనం చేయాలని ముగ్గురు నిర్ణయించుకుని,మరుసటి రోజున తెల్లవారుజామున ముగ్గురు గుడిపైకి వెళ్లి గుడి పక్కన ఉన్న యాగశాల యొక్క తలుపు తాళం బండరాయితో పగలగొట్టి అందులో ఉన్న పంచలోహ గరుడ వాహనాన్ని తీసుకొని బైకుపై వెళ్ళినారు.ఆలయ పూజారి తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా తంగళ్ళపల్లి ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా,తేదీ: 19052026 రోజున మధ్యాహ్నం ఎస్ఐ ఉపేంద్ర చారి తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, చైతన్య మణికంఠ ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం సిద్ధిపేటకు వెళ్తుండగా పాత నేరస్థుడు కావడంతో అనుమానం వచ్చి విచారించగా,తాను మరో ఇద్దరితో కలసి దొంగతనం చేసినట్టుగా ఒప్పుకున్నాడు. చైతన్య మణికంఠ ద్విచక్ర వాహనం సీజ్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని,పరారీలో ఉన్న మిగితా ఇద్దరు నిందుతులను త్వరలో పట్టుకుంటమని రిమాండ్ చేస్తామని సి.ఐ తెలిపారు.నిందుతున్ని పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్.ఐ ఉపేంద్ర చారి, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్ సంపత్, శ్రావణ్ లను సి.ఐ అభినందించారు.

## మెడికల్ షాప్ ల బంద్ విజయవంతం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

ఏఐఓసిడి ఆధ్వర్యంలో ఆన్లైన్ అమ్మకాలు వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా తలపెట్టిన ఔషధ దుకాణాల బంద్ బుధవారం గంభీరావుపేట మండలంలో విజయవంతం అయింది. మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చింత వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఈరవేణి సంజీవ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు ఔషధ దుకాణాలు బంద్ పాటింపజేశాయి. మండల వ్యాప్తంగా 42 ఔషధ దుకాణాలు ఉండగా పూర్తిస్థాయిలో బంద్ పాటించాయి. ఆన్లైన్లో విచ్చలవిడిగా విక్రయిస్తున్న ఔషధాల ను నియంత్రించి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఔషధ దుకాణాలు బంద్ లో పాల్గొన్నాయి.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

-మిల్లులకు ధాన్యంతో వచ్చిన లారీలను

24 గంటల్లో అన్లోడ్ చేసి పంపించాలి -కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉన్న శక్తి రైస్ మిల్ , అంతర్గాం , మోరపల్లి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూకొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిరక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. జిల్లాలో



వరి ధాన్యం కొనుగోలు, నిల్వలు మరియు మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియ, లోడింగ్ మరియు అన్‌లోడింగ్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులను, మిల్లర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లుల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు.అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జివాకర్ రెడ్డి , డి సి ఎస్ ఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ లు , సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయాలకు ప్రతీకలు బీరయ్య-కామరాతి బోనాలు

**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గొల్లపల్లె గ్రామంలో బుధవారం రోజున బీరయ్య-కామరాతి కళ్యాణ మహోత్సవం, మహంకాళి బోనాల పట్నాలు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి,గ్రామస్తులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,బీరయ్య-కామరాతి బోనాలు పట్నాలు గొల్ల



కురుమల ఆత్మగౌరవానికి ప్రతీకలని పేర్కొన్నారు.మన పూర్వీకులు అందించిన పవిత్ర సంప్రదాయాలను, అపురూపమైన ఒగ్గు కళను కాపాడుకుంటూనే, గొల్ల కురుమ సంఘం గ్రామ ఐక్యతను చాటడం అభినందనీయమని కొనియాడారు.ఇటువంటి ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రకాష్,ఉప సర్పంచ్ తిరుపతి,కౌన్సిలర్ చెట్టే గంగాధర్,మాజీ ఎంపీటీసీ శంకర్,ఏఎంసీ డైరెక్టర్ శ్రీకాంత్,శ్రీనివాస్,గంగ మల్లయ్య,గొల్ల కురుమ సంఘం పెద్దలు,స్థానిక నాయకులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి, బీరయ్య-కామరాతి స్వామివార్ల ఆశీస్సులు అందుకున్నారు.

# తుంగూరు అభివృద్ధిలో మరో ముందడుగు..

సర్పంచ్ రాజగోపాలరావు కృషితో

మత్తడి బ్రిడ్జి నిర్మాణ పనులు షురూ

**బీర్పూర్ ప్రభాతవార్త:**జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో తుంగూరు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న స్థానిక సర్పంచ్ రాజగోపాల్ రావు కృషితో గ్రామంలో మరో ప్రతిష్టాత్మక అభివృద్ధి పనికి శ్రీకారం చుట్టారు. మండల కేంద్రంలోని శ్రీ గుట్ట రాజ రాజేశ్వర స్వామి దేవాలయం నుండి దొంతాపూర్ వెళ్లే ప్రధాన రహదారి పనులలో భాగంగా, బుధవారం అత్యంత కీలకమైన మత్తడి బ్రిడ్జి నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికిసర్పంచ్ రాజగోపాల్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి ఈ బ్రిడ్జి నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ.. సర్పంచ్ రాజగోపాల్ రావు పదవిని చేపట్టిన నాటి నుండి గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న దొంతాపూర్ రహదారి మరియు మత్తడి బ్రిడ్జి సమస్యను సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకొని, ప్రమాణస్వీకారం చేసిన



అతి తక్కువ సమయంలోనే ఉన్నతాధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించారని హర్షం వ్యక్తం చేశారు.అనంతరం సర్పంచ్ రాజగోపాల్ రావు మాట్లాడుతూ.. గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తుంగుర్ గ్రామం ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. గుట్ట రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు, దొంతాపూర్ వెళ్లే ప్రయాణికులకు ఈ బ్రిడ్జి నిర్మాణం ద్వారా శాశ్వత రవాణా సౌకర్యం లభిస్తుందని తెలిపారు. పనులలో ఎలాంటి రాజీ పడకుండా, నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం లింగన్న, వార్డు సభ్యులు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఆడెపు మల్లీశ్వరి తిరుపతి, పనుల కాంట్రాక్టర్ నరేష్ రావు, మహమ్మద్ ముజాహిద్ మరియు గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# గౌడన్నలకు అండగా ఉంటా.. అధైర్య పడవద్దు

**-పల్లె దవాఖానాతో ప్రజల చెంతకు మెరుగైన వైద్యం**

**-ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**రాయికల్ ప్రభాతవార్త:**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు



చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.అంతకుముందు గ్రామంలో ప్రమాద వశాత్తూ దగ్ధం అయిన ఈత వనాన్ని పరిశీలించి,కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని,సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఫోన్ చేసి న్యాయం చేయాలని అన్నారు పల్లె దావకానాలతో ప్రజల చింతకే మెరుగైన వైద్య సేవలు. ప్రజలందరూ పల్లె దవాఖాన సేవలుఉపయోగించుకోవాలి జగిత్యాల నియోజకవర్గానికి అత్యధిక నిధులు 16 కోట్ల ఈజీఎస్ నిధులు మంజూరు కావడం జరిగింది.జగిత్యాల అభివృద్ధి కళ్ళకు కనబడుతుంది అని విమర్శలు చేసేవారి కి వారి విజ్ఞతకే వదిలేస్తున్న అన్నారు. ఇటిక్యాల రామారావు పల్లె బ్రిడ్జి పూర్తి చేయడానికి తన వంతుగా కృషి చేస్తా .పల్లెల్లో పచ్చదనం పరిశుభ్రత పాటించాలి .రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా ముందస్తు జాగ్రత్తలు ముఖ్యం. రాష్ట్రం లో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ తో పేద మధ్యతరగతి ప్రజల సొంత ఇంటి కల సాకారం అయింది. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గ్రామాల్లో పట్టణాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుంది అన్నారు.కల్లుగీత కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది .గీత కార్మికుల రక్షణ కోసమే కాటమయ్య కిట్లను ప్రభుత్వం అందజేయడం జరిగింది .ఇటిక్యాల ఈత వనంలో ట్రాన్స్ఫార్మర్ షిఫ్ట్ చేయడానికి అధికారులతో మాట్లాడడం జరిగింది. గీతా కార్మికులు సైతం తాటి వనంలో అగ్నిప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి చెత్త లేకుండా చూసుకోవాలని సూచించారు .ప్రకృతి అందించిన ఈత తాటికల్లు ఆరోగ్యానికి మంచిది అని అన్నారు.కల్లుగీత కార్మికుల వృత్తి అనునిత్యం సాహసోపేతమైనదని అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి,డిఎంహెచ్ఓ సుజాత,ఎమ్మార్వో నాగార్జున ఎంపీడీవో చిరంజీవి,డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్,సర్పంచ్ నిరటి శ్రీనివాస్,మోర హనుమండ్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రావు,కోల శ్రీనివాస్ రవీందర్ రెడ్డి,ఉప సర్పంచ్ సాయి రెడ్డి,మాజీ సర్పంచ్ సామల వేణు,జలంధర్,మర్తిపెల్లి శ్రీనివాస్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షుడు జవ్వాజి నర్సయ్య గౌడ్, సాయ గౌడ్,లక్ష్మణ్ గౌడ్,అరవింద్ గౌడ్, శేఖర్ రెడ్డి,యం ఏ ముకీద్,తిరుపతి గౌడ్,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు బెజ్జంకి మోహన్, వార్డు సభ్యులు,సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు,మండల గ్రామ నాయకులు,వైద్య సిబ్బంది , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర కమిటీలో జగిత్యాల జిల్లాకు సముచిత స్థానం

సభ్యునిగా చింతల శ్రీనివాస్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నౌండ్ల సంతోష్ చారి సంఘ బలోపేతం,విశ్వకర్మ సమాజ సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని 69 మంది సభ్యులతో కూడిన నూతన రాష్ట్ర కమిటీని అధికారికంగా నియమిస్తున్నట్టు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కమిటీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విశ్వకర్మ సమాజాన్ని ఒక తాటిపైకి తీసుకువచ్చి యువత,మహిళలు, మేధావులు,సామాజిక సేవకులను సంఘ నిర్మాణంలో భాగస్వాములను చేయడం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.ఈ నూతన కమిటీలో జగిత్యాల జిల్లాకు సముచిత స్థానం దక్కింది.జిల్లాకు చెందిన చింతల శ్రీనివాసును రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా,అలాగే జగిత్యాల జిల్లా సలహాదారులుగా నియమించారు.తమ జిల్లా నేతకు రాష్ట్ర కమిటీలో కీలక బాధ్యతలు దక్కడంపై జగిత్యాల జిల్లా విశ్వకర్మ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఈ రాష్ట్ర కమిటీ నియామకం విశ్వకర్మ సమాజంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని, నూతనంగా ఎంపికైన రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



# హామీల అమలులో ప్రభుత్వం విఫలం.

**రైతుల డిమాండ్ల సాధనకు 30న రెండు లక్షల మందితో రాష్ట్ర స్థాయి సమరభేరి.**

**పాడి రైతులకు లీ. 4 రూ. రాయితీ ఎందుకు నిలిపివేశారు.**

**రైతు ప్రజాసంఘాల జేపీసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు.•**

*మానకొండూర్,ప్రభాత వార్త :*

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడం,రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా, డిమాండ్ల సాధనకు కరీంనగర్ లో ఈనెల 30న రెండు లక్షల మందితో రాష్ట్ర స్థాయి రైతుల మహా గర్జన సమరభేరి సభను నిర్వహించనున్నట్లు రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పేర్కొన్నారు.రైతులకు ఇచ్చిన హామీల అమలులో నిరక్ష ్య వైఖరిని ప్రశ్నిస్తూ, అన్నదాతల న్యాయమైన డిమాండ్ల సాధనకు పార్టీల కతీతంగా రైతు ప్రజా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని పోలాడి రామారావు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా రైతు ప్రజా సంఘాల నాయకుల తో కలిసి సభ విజయవంతానికీ కౌలు రైతులు ఉపాధి హామీ హామీ వర్కర్లతో కరీంనగర్ జిల్లాలోని మాన కొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, కరీంనగర్ రూరల్, కొత్త పల్లి మండలాల్లోని ఆయా గ్రామాలలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా రవాణా, రైతుల సమీకరణ ఏర్పాట్ల పై కో. ఆర్డినేటర్ ల తో వారు సమాక్షి ంచారు.అనంతరం సమర భేరి పోస్టర్, ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలాడి రామారావు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని,నిరక్ష ్య వైఖరి వీడి వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.లేకుంటే మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.రెండు లక్షల ఋణ మాఫీ లో సగం మందికే మాఫీ చేసిన ప్రభుత్వం అర్హులైన మిగతా రైతులకు రుణమాఫీ ఎందుకు పూర్తి చేయడం లేదని రామారావు ప్రశ్నించారు. అన్ని పంటలకు 500 రూ బోనస్ ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదన్నారు.పెట్టు బడి సాయం కింద అందించాల్సి న రైతు భరోసా నిధుల విడుదల లో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ధ్వజమెత్తారు.ఇప్పటికే రెండు సార్లు రైతు భరోసా నిధులను ఎగ్గొట్టిన సర్కార్, యాసంగి సీజన్ పూర్తి కావస్తున్నా రైతుల అకౌంట్లలోనేటికీ పూర్తిగా డబ్బులు జమ చేయలేదని,పంటల సాగు సమయంలోనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు బోనస్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గతంలో ఉన్న పాల ఉత్పత్తి దారులకు లీటరుకు 4రూపాయల రాయితీ ఎందుకు నిలిపి వేశారని ప్రశ్నల వర్షం కురిపించారు.ఆయా కొనుగోలు కేంద్రంలో దాన్యం నేరుపుతూ కుప్పకూలి రైతులు మృత్యు వాత పడటం, దాన్యం కొనుగోలు చేయడం లేదని నిరసిస్తూ దాన్యాని తగల బెట్టుకోవడం,ఆత్మ హత్యా యత్నానికి పాల్పడటం, తీవ్రంగా కలచి వేసిందని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల దాన్యం అధికారుల పర్యవేక్షణ లేక పోవడం తో మిల్లర్లు కింది స్థాయి సిబ్బంది కుమ్మక్కై తేమ, తాలు పేరుతో క్వింటాల్ కు ఏడు నుండి 8 కిలోల వరకు కోత విధిస్తూ రైతులను నిలువుగా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై పోరాటమే లక్ష ్యంగా ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వ నిరక్ష ్య వైఖరి నిరసిస్తూ డిమాండ్ల సాధనకు ఈ నెల 30 న కరీంనగర్ లో రైతు ప్రజాసంఘాల జేపీసీ ఆధ్వర్యంలో రెండు లక్షల మందితో రాష్ట్ర స్థాయి రైతుల మహా గర్జన సమర భేరి సభను పార్టీల కతీతంగా చారిత్రాత్మకంగా నిర్వహిస్తామని పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా కదలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు సర్పంచ్ పారు నంది కిషన్,బొమ్మెన సమ్మయ్య, ఒడ్నాల బాలింగం,బూస తిరుపతి బాకారపు వేణు, గోపు సత్యనారాయణ రెడ్డి,మాడ రాజిరెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, దొంగల రాములు , కలకుంట్ల సత్యనారాయణ రావు, గోపు సత్యనారాయణ రెడ్డి,గడ్డి గణేష్, దావు శ్రీనివాస్ రెడ్డి,దాడి కొమురయ్య, ఉమ్మెంత శ్యామ్ సుందర్ రెడ్డి,గడ్డి పర్శరాములు, సాగర్ రావు వివిధ మండలాల గ్రామాలకు రైతులు పాల్గొన్నారు.



## జగ్గయ్యపల్లి లో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణి...

*మానకొండూర్, ప్రభాత వార్త :*

మండలం లోని జగ్గయ్యపల్లి గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్



పాకాల వందన రెడ్డి ఉపాధి హామీ కూలిలకు మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకేట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వందన రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎండ తీవ్రత బాగా ఉన్నందున కూలీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి గడ్డం వెంకటరమణ, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లం అనిల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ సీ ఐ గా బొల్లం రమేష్.

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*



వరంగల్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న బొల్లం రమేష్ బుధవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. సిబ్బంది మొక్క అందించి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీ ఐ బొల్లం రమేష్ మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంచనీ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతల పరిరక్షణ కృషి చేస్తానని అన్నారు.

## రైస్ మిల్లులో దిగుమతి త్వరితగతిన పూర్తిచేయాలి

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస రెడ్డి**

*మానకొండూర్, ప్రభాతవార్త :*

రైస్ మిల్లులో ఎక్కువమంది హమాలీలను ఏర్పాటు చేసుకొని జాప్యం కాకుండా దిగుమతి త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) డి. శ్రీనివాస రెడ్డి రైస్ మిల్ ఓనర్స్ లకు సూచించారు. బుధవారం మండలం సదాశివపల్లి లోని గల మీనాక్షి రైస్ మిల్లు ను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి



దిగుమతి ప్రక్రియను పరిశీలించారు. తాలు, తూకం పేరుతో రైతులను దోపిడీ గురి చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ముం దుగా మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ విజయ్ కుమార్, పౌర సరఫరా డిప్యూటీ తహశీల్దార్ సురేందర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గిర్దావార్ ప్రీతి, జీపీఓ సాగర్ పాల్గొన్నారు.

## ఎస్సీ గ్రూప్ - I కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ఎస్సీ గ్రూప్ - 1 పరిధిలోని 15 ఉప కులాల ఆర్థిక, రాజకీయ సాధికారత కోసం రూ. 5,000 కోట్ల నిధితో ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో 1500 గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి, ప్రభుత్వ ఖర్చుతోనే బేడ బుడగ జంగాల ఆత్మగౌరవ భవనం నిర్మించాలని, కో నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని, వర్గీకరణ జరిగి ఏడాది గడుస్తున్నా గ్రూప్ - 1 కులాలకు ఆశించిన గుర్తింపు లభించ లేదని, గ్రూప్ - 1 పరిధిలోని 15 కులాలలో బేడ బుడగ జంగాల జనాభా 2 లక్షలు ఉన్నందున ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దేవుని కుమార్, కార్యదర్శి చింతల రాజ్ పులేందర్ తదితరులు పాల్గొన్నారు.





## ఏ గ్రేడ్ ధాన్యాన్ని బి గ్రేడ్ గా మార్చి దోపిడి...

**బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి**

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

ఆరుగాలం రైతు కష్టించి పండించిన పంటను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని ఇబ్బందుల గురి చేస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.ప్రధానంగా నాణ్యమైన ఏ గ్రేడ్ పంటలను సైతం బి గ్రేడ్ గా మార్చడం , తాలు,



తరుగు పేరిట కోతలు విధించి కాంగ్రెస్ సర్కార్ మిల్లర్లతో కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీ చేస్తుందని ఆరోపించారు.బుధవారం కొత్తపల్లి మండలంలో పంట కొనుగోలు కేంద్రాలను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించి కాంగ్రెస్ ప్రభుత్వం,స్థానిక అధికార యంత్రాంగంను విమర్శించారు.నాణ్యమైన ధాన్యాన్ని కూడా కావాలనే ఖిబిగ్రేడ్ఖిగా మారుస్తూ, క్వింటాల్‌కు రూ. 20 చొప్పున ధరలో కోత విధిస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారని, 17శాతం ఉండాల్సి న తేమ శాతం 11శాతానికి పడిపోయిందన్నారు.దీంతో రైతులు క్వింటాల్‌కు అదనంగా 7 కిలోల ధాన్యాన్ని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎఫ్‌సీఐ నిబంధనల కంటే తాలు తక్కువగా ఉన్నప్పటికీ, అధికార పార్టీ అండతో మిల్లర్లు చెలరేగిపోతున్నారని ఆయన ధ్వజమెత్తారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సంచికి 56 కిలోల తరుగు తీసి రైతులకు అన్యాయం చేసిందని, కాంగ్రెస్ కూడా అదే బాటలో ప్రయాణిస్తుందని ఆరోపించారు. జిల్లావ్యాప్తంగా పంట కొనుగోలు మందకొండిగా కొనసాగుతున్నాయని రైతులకు పంటపై ఏలాంటి ఆంక్షలు , కోతలు విధించకుండా పంట కొనుగోళ్ళను చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కొత్తపల్లి జోన్ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, సర్పంచులు కోమటిరెడ్డి అంజన్ కుమార్, నునుగొండ మానస, ప్రవీణ్, ఉప సర్పంచ్ అరె నరేష్, కట్ల వెంకటేష్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పారిశుధ్య పనులు వేగవంతం

**కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**

*కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:*

నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు పారిశుధ్య పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులకు ఆదేశించారు. బుధవారం నగరంలోని 51వ డివిజన్ వావిలాలపల్లి, కమాన్, ఆదర్శనగర్, వ్యవసాయ బీట్ మార్కెట్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. వావిలాలపల్లిలో ఖాళీ స్థలాల్లో చెత్త, బహిరంగ మలమూత్ర విసర్జన సమస్యలను స్థానిక కార్పొరేటర్ బండారి వేణు, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. కమాన్ ప్రాంతంలో డ్రైనేజీల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్, సిల్ట్ తొలగింపునకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. బీట్ మార్కెట్‌లో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నగర పారిశుధ్య పనులను మరింత మెరుగు పరిచి స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో నగరపాలక సంస్థ ఉత్తమ ర్యాంకు సాధించేలా కార్మికులు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రంలో కార్పొరేటర్ బండారి వేణు, ఎంహెచ్ఓ సుమన్, సానిటేషన్ సూపర్ వైజర్లు శ్యామ్ రాజ్, అనిల్ కుమార్, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.



# హుజురాబాద్, జమ్మికుంటలో మెడికల్ షాపుల బంద్ విజయవంతం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

భారతదేశ వ్యాప్తంగా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ యూనియన్‌ల పిలుపు మేరకు బుధవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట మండలాల పరిధిలో ఆల్ ఇండియా కెమిస్ట్రీల బంద్ విజయవంతమైంది. ఆన్‌లైన్‌ల ద్వారా విచ్చలవిడిగా అన్ని రకాల మందులు అమ్మడం, దీనికి తోడు



మాదకద్రవ్యాల దుర్వినియోగం పెరుగుతున్న ఈ రోజుల్లో గ్రామీణ ప్రాంతాలు మొదలుకుని పట్టణాల వరకు యువత చెడు ప్రభావాలకు గురవుతున్నారని, కెమిస్ట్లు బుధవారం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆన్‌లైన్‌లో నకిలీ మందులు విక్రయాలు రోజురోజుకు పెరిగిపోతుండడంతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని మెడికల్ షాపుల యజమానుల సంఘం అధ్యక్షులు కెఆర్‌వి నర్సయ్య, వెంకన్న, భాస్కర్‌లింగంలు ఆవేదన వ్యక్తం చేసారు. ఆన్‌లైన్ ద్వారా సేకరించి మందులు విక్రయాలు పెరిగిపోతుండడంతో నకిలీ మందుల సరఫరా అధికంగా జరిగి ముప్పు ఏర్పడుతుందన్నారు. జరుగుతున్న ఈ సంఘటనలపై తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి, తగు చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేసారు. కేంద్ర, రాష్ట్ర యూనియన్‌లు ఇచ్చిన పిలుపుమేరకు హుజురాబాద్, జమ్మికుంట కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికల్ షాపులను ప్రశాంత వాతావరణంలో బంద్ నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ బంద్ పిలుపులో హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలోని మెడికల్ షాపులు సహకరించి విజయవంతం చేసారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు శ్యాం కిషోర్, రమేష్, దేవేందర్, సత్యం, ప్రసాద్, యశ్వంత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతుల పడుతున్న సమస్యలు పరిష్కరించాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్నా ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం హుజురాబాద్ మండల రెవెన్యూ కార్యాలయంలో రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు ఎదుర్కొంటున్న ధాన్యం కొనుగోలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, బి కేటగిరి పేరుతో సాగుతున్న దోపిడిని అరికట్టాలని, వర్ష సూచన ఉన్నందున కొనుగోలను పూర్తి చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, కటింగ్ పేరిట రైతులను ఇబ్బందుల పాలు చేయరాదని



అన్నారు. సకాలంలో చెల్లింపులు చేయాలన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు నిబంధనల ప్రకారం వెంటనే డబ్బులు ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, యాంసాని శశిధర్, నరాల రాజశేఖర్, అంకతి వాసు, తిప్పబత్తిని రాజు, బొరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్, రాకేష్, రాధ, క్యాస వెంకటేష్, అజయ్, రవీందర్, ఉమా శంకర్, ఐలయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో దివ్యాంగుడు మృతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని 21వ వార్డుకు చెందిన గాజర్ల సతీష్ (45) అనే దివ్యాంగుడు బుధవారం వడదెబ్బతో మృతి చెందాడు. గాజర్ల వెంకటయ్య - సుగుణమ్మల కుమారుడైన సతీష్ నిరుపేద కుటుంబానికి చెందిన వాడు. సతీష్ మృతి చెందడంతో ఆయన అంత్యక్రియలు చేయడానికి వారి వద్ద డబ్బులు లేకపోవడంతో కౌన్సిలర్ మనోజ్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు గోవర్ధన్, ఇతరులు విరాళాలు అందించారు. కాగా ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు

# యువత మత్తు పదార్థాలకు బానిస కారాదు....సి ఐ కరుణాకర్.

వీణవంక, ప్రభాత వార్త:

యువత మత్తు పదార్థాలకు బానిస కారాదని హుజురాబాద్ సి ఐ కరుణాకర్ అన్నారు. బుధవారం తెల్లవారుజామున కోర్కల్ గ్రామములో సి పి గౌస్



ఆలం ఆదేశానుసారం హుజురాబాద్ పట్టణ సి ఐ ఆధ్వర్యములో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామములోని 50 ద్విచక్ర వాహనాలు,7 ఫోర్ వీల్ ,ఒక ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని ,సరైన ధ్రువపత్రాలు లేని వారికి జరిమానా విధించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికీ లైసెన్స్ తప్పకుండా ఉండాలని , వాహనాల కు ఇన్సూరెన్స్ తో పాటు సరైన ధృవ పత్రాలుండా లన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే కటి న చర్యలు తప్పవ న్నారు. గ్రామాల్లో అపరిచితులు కనబడితే పోలీసులకు సమాచారమి వ్వాలన్నారు. ఈ కార్యక్రమము లో జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్ ,వీనవంక , శంకర పట్నం ఎస్సైలు తిరుపతి, చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ అనిల్ తో 50 మంది పోలీస్ లు పాల్గొన్నారు.

# బిజెపి మండల శాఖ అధ్యక్షుడికి సన్మానం

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

నూతనంగా జమ్మికుంట మండల భారతీయ జనతా పార్టీ (బిజెపి)



మండల శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన రమేష్ యాదవ్ ని బుధవారం ఆలే ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ తో పాటు రాజేందర్ ఆవుల తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి షాపులో సిసి కెమెరాల ఏర్పాటు తప్పనిసరి -- డిసిపి వెంకటరమణ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ప్రతి షాపులో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని డిసిపి వెంకట రమణ సూచించారు. ఇటీవల దొంగతనాలు ఎక్కువ కావడంతో బుధవారం హుజురాబాద్ లోని పలు బంగారు షాపుల్లో సందర్శనలో భాగంగా ఆయన మాట్లాడుతూ వేరే ప్రాంతాల నుంచి వచ్చే వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. షాపులోకి వచ్చిన వారి వద్ద విధిగా ఆధార్ కార్డు తీసుకోవాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు వచ్చినప్పుడు వారిపై ప్రత్యే క దృష్టి కేంద్రీకరించాలని, అవసరమైతే పోలీసుల సహాయం తీసుకోవాలని అన్నారు. అపరిచిత వ్యక్తులకు కిరాయి ఇచ్చేవారు వారికి సంబంధించిన ఐడెంటి కార్డులు తీసుకోవడంతో పాటు పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. షాపులు మూసే సమయంలో ఒకటికి రెండుసార్లు తాళం సరి చూసుకోవాలన్నారు. అనుమానితులుగా భావిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి మాధవి, సిఐ కరుణాకర్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



# కిషోర బాలికలకు ప్రత్యేక శిబిరం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కిశోర బాలికల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని బుధవారం జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రారంభించారు. కిషోరా బాలికలకు మెప్మా,వావిలాల ప్రాథమిక వైద్య



ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యులు చందన కిషోరా బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ శ్రవణ్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 1518 సంవత్సరాలు ఉన్న కిషోరా బాలికలకు హిమోగ్లోబిన్, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. బాలికలు విధిగా పౌష్టికమైన ఆహారం తీసుకోవాలన్నారు. బాలికలకు ఎటువంటి సందేహాలు ఉన్న నేటి నుండి ఈ నెల 23వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ మొలుగు చందన, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ అంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, కొండపాక సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధ, మెప్మా సి.ఎల్.ఆర్పిలు జ్యోతి, ఆర్పిలు, ఆశ వర్కర్లతో పాటు కిషోరా బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో మెడికల్ షాపుల బంద్ విజయవంతం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఇచ్చిన ఆదేశాల మేరకు బుధవారం నిర్వహించిన ఆల్ ఇండియా మెడికల్ షాపుల బంద్ జమ్మికుంటలో విజయవంతం అయింది. ఆన్లైన్ ద్వారా విచ్చలవిడిగా మందులు అమ్మడం మాదకద్రవ్యాల దుర్వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో యువత చెడు ప్రభావాలకు గురవుతున్నారని మెడికల్ షాపుల నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఆన్లైన్లో నకిలీ మందులు విక్రయాలు పెరుగుతుండడంతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని వారు తెలిపారు. ఈ సమస్యలపై ప్రభుత్వ దృష్టి ఆకర్షించేందుకు ఒకరోజు బంధు పిలుపు ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ నేపథ్యంలో జమ్మికుంట మెడికల్ షాపుల అసోసియేషన్ ఆధ్వర్యంలో బందును ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని అన్ని మెడికల్ షాపులు సహకరించాలని వారు తెలిపారు. ఈ బంద్ విజయవంతం కావడానికి సహకరించిన జమ్మికుంట మెడికల్ షాప్ యాజమాన్యానికి నిర్వాహకులకు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పి వెంకటేశ్వర్లు, కె ఆర్ వి నరసయ్య, వెంకన్న, భాస్కర్ లింగం, శ్యామ్ కిషోర్, రమేష్, దేవేందర్, సత్యం, ప్రసాద్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# మట్టి మాఫియా అంటేనే మనోహర్ రెడ్డి

కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తరిమిన ఘటన మరిచావా

అక్రమ దందాలు చేసిన బి.ఆర్.ఎస్ నాయకులకు

ప్రజా ప్రభుత్వంపై మాట్లాడే అర్హత లేదు

ధాన్యం తూకంలో మోసం నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే

చింతకుంట విజయరమణ రావు సవాల్

పారదర్శకంగా ధాన్యం, మక్కల కొనుగోలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మట్టి మాఫియా అంటేనే పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాజీ అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం, మొక్కజొన్న (మక్కల) కొనుగోలు విషయంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో రైతులకు సంబంధించిన కొనుగోళ్లు అత్యంత పారదర్శకంగా జరుగుతున్నాయని వివరించారు. మంగళవారం రోజున మనోహర్ రెడ్డి మాట్లాడిన మాటలను వింటుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని, వారి అబద్ధపు మాటలను ప్రజలు నమ్మే ప్రసక్తి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి దమ్ముంటే వడ్ల కొనుగోలు విషయంలో తూకంలో మోసం జరిగిందని నిరూపించాలని, అలా నిరూపిస్తే తాను శాసనసభ్యుడి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. వడ్ల కొనుగోలు విషయంలో మాట్లాడే అర్హత మనోహర్ రెడ్డికి లేదని, గత బీఆరఎస్ హయాంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలో క్వింటాలుకు 10 నుండి 15 కిలోల వరకు కోతలు విధించి రైతుల నడ్డి విరిచిన ఘనత వారిదేనని దుయ్యబట్టారు. ఆ విషయం రైతులు కూడా ఎక్కడికి వెళ్లినా చెబుతున్నారని అన్నారు. అంతేకాకుండా మనోహర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గంలోని అప్పన్నపేట కొనుగోలు కేంద్రానికి వెళ్లిన సమయంలో గ్రామ ప్రజలు తిరగబడి తరిమితే, తన చెప్పులు కూడా విడిచిపెట్టి పోలీస్ జీప్‌లో ఎక్కి పారిపోయిన చరిత్రను గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే వరి కొనుగోళ్లలో పెద్దపల్లి జిల్లా నాలుగో స్థానంలో ఉందన్నారు. మనోహర్ రెడ్డికి తెలిసినంత అక్రమ దందాల గురించి తమకెవరికీ తెలియదని, వారి ప్రభుత్వ హయాంలో ఇసుక మాఫియా, మట్టి అక్రమ దందాలు చేసింది ఎవరో నియోజకవర్గ ప్రజలందరికీ బాగా తెలుసని అన్నారు. గత పాలకులు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు సాగునీరు అందించక అరిగోస పెట్టి



అన్నదాతల ఆదాయానికి గండికొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి, తాను శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో చివరి ఆయకట్టు (టేలాండ్) ప్రాంతానికి కూడా పూర్తి స్థాయిలో సాగునీరు అందించి రైతన్నల మొహంలో ఆనందం చూశామని విజయరమణ రావు గుర్తుచేశారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట విషయంలో కూడా ఎలాంటి కోతలు లేకుండా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. తాను శాసనసభ్యుడిగా ఉన్నంత వరకు రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా కొనుగోలు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మక్కలు కొనుగోలు చేస్తూ రైతులకు అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం సేకరించిన మక్కలకు మార్కెటింగ్ లేనప్పటికీ, ఆ నష్టాన్ని భరిస్తూ ప్రభుత్వం క్వింటాల్‌కు 2400 రూపాయలు చెల్లిస్తోందని వివరించారు. గత బీ.ఆర్.ఎస్ పాలనలో అప్పటి ప్రజాప్రతినిధులు కొనుగోళ్లలో పూర్తి స్థాయిలో రైతులకు అన్యాయం చేశారని, ఇప్పుడు వారే వడ్ల కొనుగోలుపై మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. మనోహర్ రెడ్డి శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు మట్టి అక్రమ దందాలు చేసి ట్రినిటీ విద్యాసంస్థల్లో నిల్వ చేసుకున్న విషయం కూడా ప్రజలకు తెలుసని, గతంలో పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ గోదాం నిర్మాణ సమయంలో రేకులు కూడా ఎత్తుకుపోయిన ఘనత మాజీ ఎమ్మెల్యేదేనని, ఇలా చెప్పుకుంటూ పోతే వారి లీలలు ఇంతా అంతా కావని ఎద్దేవా చేశారు. బీ.ఆర్.ఎస్ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే అర్హత లేదని, కేటీఆర్, హరీష్ రావుల ప్రమేయంతో ప్రజా ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. అక్కడక్కడ ఉన్న మైపాల్ రెడ్డి లాంటి తాబేదారు నాయకులతో రైతులను మభ్యపెట్టి కొనుగోలు కేంద్రాల వద్ద గందరగోళాలు సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్లు నూగిళ్ల మల్లయ్య, బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్లు కూర మల్లారెడ్డి, మినుపాల ప్రకాష్ రావు, మాజీ జెడ్పీటీసీ గోపగాని సారయ్య గౌడ్, కౌన్సిలర్లు కొమ్ము సుధాకర్, ములుగూరి కమల్, గుజ్జుల కుమార్, పూరెల్ల శైలజ సుధాకర్, దొడ్డుపల్లి జగదీష్, ఇల్లెందుల రజని, సర్పంచులు, ఊరగొండ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ మస్రత్, ముత్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త



## శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలి

రామగుండం సీఐ కృష్ణ

రామగుండంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

డాగ్ స్క్వాడ్‌తో కలిసి ప్రత్యేక చెకింగ్ నిర్వహించిన పోలీసులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని రామగుండం సీఐ కృష్ణ కోరారు. రామగుండం పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా రామగుండం సీఐ కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం కలిసి ప్రత్యేక ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు రామగుండం మజీద్ టర్నింగ్ ప్రాంతం, స్మోకింగ్ జోన్లు, పాన్ షాపులు, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రాంతాల్లో చేపట్టారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను పరిశీలించడంతో పాటు అక్కడి పరిస్థితులను పోలీసులు తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా పోలీసులు స్థానిక ప్రజలతో మాట్లాడి ఈ చెకింగ్ నిర్వహించడానికి గల కారణాలను వివరించారు. ప్రజల భద్రత కోసం, నేరాలను ముందుగానే అరికట్టేందుకు ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, రామగుండం ప్రాంతంలో ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు, నేరాలకు అవకాశం లేకుండా చేయడమే ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం ఎస్సై వెంకట్, నార్కోటిక్ టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## మండల విద్యా వనరుల కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేసిన విద్యాశాఖాధికారి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి జి.శారద, సమగ్ర శిక్ష ప్లానింగ్ కో ఆర్డినేటర్ మల్లేష్ గౌడ్ బుధవారం రోజున పెద్ద పల్లి మండల విద్యా వనరుల కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన సిబ్బందిని గుర్తించి, అటెండెన్స్ రిజిస్టర్‌లో నమోదు చేయడం జరిగింది. ఆకస్మిక తనిఖీ అనంతరం డిఈఓ ఎంఆర్సి సిబ్బందితో ఒక ప్రత్యేక రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో జరుగుతున్న క్యాస్ట్ అప్డేటింగ్, విద్యార్థుల (2026-27) ఆన్‌లైన్ స్టేటస్‌ను క్షుణ్ణంగా విశ్లేషించి, పనులను వేగవంతం చేయడానికి తగిన సలహాలు, సూచనలు అందించారు. డిఈఓ కార్యాలయం నుండి వచ్చే ఆదేశాలకు సకాలంలో స్పందించి, అప్పగించిన విధులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

### కూనారం పరిశోధన కేంద్రంలో మే 23 నుండి విత్తన వారోత్సవాలు

జిల్లా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి. సతీష్ చంద్ర

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విత్తన మేళాలో భాగంగా, కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఈ నెల 23 నుండి 30 వరకు విత్తన వారోత్సవాలను నిర్వహించనున్నట్లు కూనారం పరిశోధన కేంద్రం కే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి. సతీష్ చంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పెద్దపల్లి ఐటీఐ కళాశాలలో ఘనంగా యూత్ పార్లమెంట్ కార్యక్రమం

99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మూడవ రోజు విజయవంతం

విజేతలకు ఈ నెల 23న కలెక్టరేట్‌లో మెమెంటోల బహూకరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యూత్ పార్లమెంట్ (యూత్ పార్లమెంట్) కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. బుధవారం ఈ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మూడవ రోజు (డే 3) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాటల పోటీలు మరియు కథా వర్ణన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ వైవిధ్యభరితమైన పోటీలకు విద్యార్థుల నుండి విశేష స్పందన లభించగా, సుమారు 280 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఈ నెల 23వ తేదీన పెద్దపల్లి ఐడీఓసీ కలెక్టరేట్ వేదికగా మెమెంటోలు మరియు ప్రశంసా పత్రాలను అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాజశేఖర్, ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్, వైస్ ప్రిన్సిపాల్, ట్రైనింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించడంతో పాటు కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేశారు.



## రైతులకు అందుబాటులో 50 శాతం సబ్సిడీ పచ్చిరొట్టె ఎరువులు

పెద్దపల్లి వ్యవసాయ అధికారి డి. నాగార్జున వెల్లడి

డీసీఎంఎస్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల్లో జిలుగ విత్తనాలు సిద్ధం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్టె ఎరువులైన జిలుగ విత్తనాలు అందు బాటులో ఉన్నాయని పెద్దపల్లి వ్యవసాయ అధికారి డి.నాగా ర్జున ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కోఠి కాంప్లెక్స్ నందు గల డీసీఎం ఎస్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంతో పాటు బ్రాహ్మణపల్లిలోని డీసీఎంఎస్ కేంద్రం నందు ఈ విత్తనాలు సిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు. ఈ సబ్సిడీ జిలుగ విత్తనాలు కావలసిన రైతు సోదరులు తమ యొక్క పట్టాదారు పాస్ పుస్తకం నకలు, ఆధార్ కార్డు నకలును సంబంధిత కేంద్రాల్లో సమర్పించి విత్తనాలను తీసుకోవచ్చని సూచించారు. ఒక బస్తా జిలుగ విత్తనాలు 30 కిలోల బరువు ఉంటుందని, ఇది సుమారు 2.20 ఎకరాల సాగు భూమికి పూర్తిగా సరిపోతుందని వ్యవసాయ అధికారి వివరించారు. మార్కెట్లో ఒక కిలో జిలుగ విత్తనాల పూర్తి ధర 163.50 రూపాయలుగా నిర్ణయించబడిందని, ఇందులో ప్రభుత్వం అందించే సబ్సిడీ మొత్తం కిలోకు 81.75 రూపాయలు పోగా, రైతు సోదరులు చెల్లించాల్సిన నికర ధర కిలోకు కేవలం 81.75 రూపాయలు మాత్రమేనని స్పష్టం చేశారు. దీని ప్రకారం ఒక పూర్తి బస్తాకు రైతు సోదరులు 2452.50 రూపాయలు చెల్లించి ఈ పచ్చిరొట్టె ఎరువులను పొందవచ్చని తెలిపారు. వానాకాలం పంటల సాగుకు ముందే భూసారాన్ని పెంచుకునేందుకు ఈ పచ్చిరొట్టె ఎరువులు ఎంతగానో ఉపయోగపడతాయని, కాబట్టి నియోజకవర్గ, జిల్లా పరిధిలోని రైతు సోదరులందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి డి.నాగార్జున కోరారు.

చొప్పదండి వార్త



# కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తక్షణం తరలించాలి

**చొప్పదండి మండలంలో**

**పేరుకుపోయిన లక్షన్నర కు పైగా**

**ధాన్యం బస్తాలు**

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర**

**ఉపాధ్యక్షులు కృష్ణ రెడ్డి**

**తహశీల్దార్‌కు వినతిపత్రం**

**అందజేసిన బీజేపీ నాయకులు**

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లక్షకు పైగా నింపిన బస్తాలు, ధాన్యం పేరుకుపోయి, దాదాపు 50 శాతం ధాన్యం కేంద్రాల్లోనే ఉండిపోయిందని, ప్రభుత్వం తక్షణం స్పందించి ఈ ధాన్యాన్ని తరలించి రైతులను ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ చొప్పదండి, రూరల్, టౌన్ బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి స్థానిక తహశీల్దార్ నవీన్ కుమార్‌కు బుధవారం వినతి పత్రాన్ని



అందజేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు హామీ ఇస్తున్న, క్షేత్రస్థాయిలో ధాన్యం తరలింపునకు ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆరోపించారు. ఈ నెల 25వ తేదీన నూతన వ్యవసాయ కార్తె (రోహిణి) వస్తున్నందున, ఆలోపే ధాన్యం పూర్తిగా తరలించాలని జిల్లా యంత్రాంగం ఆదేశించినా, క్షేత్రస్థాయిలో అది ఎక్కడా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం సకాలంలో గోనె సంచులు ఇవ్వకపోవడంతో, దేశాయిపేటలో రైతులే సొంతంగా సంచులు కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింఅకాల వర్షాలు పడితే ధాన్యం రంగు మారి అటు రైతులు, ఇటు ప్రభుత్వం ఇద్దరూ నష్టపోయే ప్రమాదం ఉందనీ అయినా సరే అధికారుల్లో చలనం లేకపోవడం దారుణమని వాపోయారు. నాణ్యమైన ధాన్యాన్ని బి గ్రేడ్ లో కొంటుంటే జిల్లా కలెక్టర్ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ యుద్ధప్రాతిపదికన మిల్లర్లు, అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని తక్షణమే తరలించేలా చర్యలు చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబీజేపీ చొప్పదండి రూరల్ అధ్యక్షులు మొగిలి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ మ్మనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కౌన్సిలర్ జిట్ట కుమార్, గొల్ల గట్టస్వింగిరెడ్డి భూమిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు కొమ్ము రమేష్ ఎడ్ల సురేష్, చల్ల అనుష్, మాజీ ఉపసర్పంచ్ లు విలసాగరం అంజయ్య, బైరగొని కిట్టు గౌడ్, సంఘ నరేష్ , కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు కళ్లెం మనిష్ రెడ్డి, పెంచికల రమాదేవి, జొంగోని తిరుపతి గౌడ్, దొంతి సారపు సంపత్, తాటికొండ కుమార్, మంచి కట్ల మల్లేష్, తాడూరి శివకృష్ణ, రాపల్లి శ్రీనివాస్, గుర్రం సమరసింహారెడ్డి, ఒడ్నాల శశిధర్, అమరగుండ తిరుపతి, నెల్లి అనిల్, ఊరెళ్ల తిరుపతి, ఒరుగుల తిరుపతి, బైకన్ రాజు బైర మల్లేష్, కాలోజీ వెంకటరమణ, చుక్క శ్రీకాంత్ , కొత్తూరి అశోక్ అర్ధవెల్లి శ్రీనివాస్, స్వర్గం కళ్యాణ్, భక్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ విజ్ఞప్తి పంట వ్యర్థాలను కాల్చకండి

**అనేక అనర్థాలకు దారితీస్తుంది**

**కలియదున్ని డికాంపోజ్ చేస్తే ఎంతో మేలు**

**మార్కెట్ కమిటి చైర్మన్ కొత్తూరి మహేష్**

చొప్పదండి,ప్రభాతవార్త:



పంట వ్యర్థాలను కాల్చడం వల్ల పొగ, విషవాయులు గాలిలో కలిసి ఆక్సిడెంట్స్ అయ్యే ప్రమాదాలు జరగడం తో పాటు అనేక అనర్థాలకు దారితీస్తుంది అని, అందుకే రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతుల కు చొప్పదండి మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి మార్కెట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ పంట వ్యర్థాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, నేల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు .నెలలోని ముఖ్యమైన సూక్ష్మ జీవులు పోషకాలు కాలిపోయి భూసారం తగ్గిపోతుందని, ప్రత్యామ్నాయ మార్గాలు పంటవ్యర్థాలను రోటవేటర్తో కలియదున్ని, డీకంపోజర్లు చల్లడం ద్వారా ఒక ఎకరాకి 300 రూపాయల ఖర్చుతో సేంద్రియ ఎరువు తయారు చేసుకోవచ్చు అది అర్థం చేసుకోవడం రైతులు అలవాటు చేసుకోవాలని కోరారు.

## నరకయాతన పడుతున్న రైతుల సమస్యలు తీర్చాలి

మల్యాల /ప్రభాతవార్త



ప్రభుత్వ నిరక్ష్య వైఖరి ప్రణాళిక లోపం కారణంగా కొనుగోలు సకాలంలో చేపట్టకపోవడం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నరకయాతన పడుతున్నారని , రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బుధవారం మల్యాల మండల బిజెపి శ్రేణులు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు, ముఖ్యంగా ధాన్యం తాలు తరుగు తోపాటు బి, కేటగిరి పేరుతో రైతులను మోసం చేస్తున్న వ్యవహారంపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, వర్షాలు సమీపిస్తున్నందున కేంద్రాల వద్ద కొనుగోలను వెంటనే చేపట్టి కొనుగోల లో మోసాలను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు, బిజెపి నాయకులు మల్లేశం ,వేణు, గౌతం ,పరమేష్ , రమేష్, రాజు, గంగారాం, మల్లేశం తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు,

## అరకోరా అనుమతులు అడ్డగోలుగా తరలింపులు

**ప్రకృతి సహజ సంపద కొల్లగొడితే చూస్తూ**

**ఊరుకుండలా**

**మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

గంగాధర,ప్రభాత వార్త :



నియోజకవర్గంలోని గంగాధర రామడుగు చొప్పదండి బోయిన్పల్లి మండలాల్లో నీటి వనరుల సంరక్షణ కరువైందని నీటిపారుదల శాఖ అధికారులు చెరువుల నిర్వహణ పట్టించుకోవడంలో చెరువులలో మట్టి అక్రమంగా తవ్వుతూ ఉన్నారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు బుధవారం స్థానిక బి ఆర్ఎస్ నాయకులతో కలిసి గంగాధర మండలంలోని కురిక్యాల చెరువును సందర్శించారు ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ...ధనార్జనే ధ్యేయంగా మట్టి మాఫియా చెరువును విధ్వంసం చేస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని చొప్పదండి నియోజకవర్గం లో నీటి వనరుల శాఖ నీటిపారుదల శాఖ అధికారులు చెరువుల నిర్వహణ పట్టించుకోకపోవడంలో మట్టి అక్రమంగా తవ్వుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టి తవ్వకాలను నియంత్రణ నియంత్రించాల్సిన ఇరిగేషన్ మైనింగ్ శాఖల అధికారులు పట్టించుకోకపోవడంతో చెరువులు రూపురేఖలు కోల్పోతున్నాయని అన్నారు. మట్టి మాఫియా స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారుల అండదండలతో తవ్వకాలను నిర్వహిస్తుందని ఆరోపణ వ్యక్తం అవుతున్నాయని తెలిపారు ప్రకృతి సహజ సంపదను కొల్లగొడితే సహించేది లేదని అన్నారు

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన రూరల ఏసీపీ

రామడుగు, ప్రభాతవార్త :



రామడుగు మండల పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ రూరల్ ఏసీపీ జి. విజయ్ కుమార్ బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖి లో భాగంగా క్రైం డీటెయిల్స్, పెండింగ్ కేసులకు సంబంచిన వివరాలు ఎస్సై ని అడిగి తెలుసుకున్నారు. మండలం లో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తం గా ఉండాలన్నారు. రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి సీఐ. ప్రదీప్ కుమార్, ఎస్సై రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చూసి చేరికలు

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి,ప్రభాతవార్త:



రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, పరిపాలనకు ఆకర్షితులై చొప్పదండి నియోజకవర్గ పరిధిలో ని పలు మండలాల్లో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం చొప్పదండి పట్టణానికి చెందిన పట్టణ బి ఆర్ ఎస్ మహిళా అధ్యక్షురాలు, మాజీ మార్కెట్ డైరెక్టర్ చెట్టిపల్లి పద్మ బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఉత్సవ కమిటి చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొట్టె అశోక్ తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## పెట్రోల్.. డీజిల్‌పై రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ తగ్గించకపోవడం సిగ్గుచేటు

**బిజెపి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్**

చొప్పదండి,ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచారని గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర లో మాత్రం పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గించకపోవడం అత్యంత సిగ్గుచేటని బిజెపి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ మేరకు బుధవారం విలేకరుల తో మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రజల సంక్షేమాన్ని కాంక్షి ంచి వ్యాట్ తగ్గించి లీటర్ పెట్రోల్, డీజిల్ ధరలపై ఉపశమనం కలిగిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రజల రక్తాన్ని పిండుకోవడమే ధ్యేయంగా పెట్టుకుందని మండిపడ్డారు. తక్షణమే వ్యాట్ తగ్గించాలి, బడ్జెట్ సాకులు చెప్పడం మాని, తక్షణమే పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గించి సామాన్య ప్రజలకు ఊరట కల్పించాలని, లేని యెడరాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి వ్యాట్ తగ్గించకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## నిరంతర విద్యుత్ సరఫరా కు అదనపు పిటిఆర్ బ్రేకర్ ఏర్పాటు

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలం రాంపూర్33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో అధిక లోడ్ వల్ల ఏర్పడుతున్న విద్యుత్ అంతరాయం నివారించేందుకు వ్యవసాయ రంగంతో పాటు ఇండస్ట్రియల్,గృహ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా కై ఏర్పాటుచేసిన అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ బ్రేకర్లను బుధవారం జగిత్యాల జిల్లా విద్యుత్ సూపరిండెంట్ సుదర్శనం ప్రారంభించారు, ఉప కేంద్రంలో అదనంగా పవర్ ట్రాన్స్ఫార్మర్ బ్రేకర్ ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ సామర్థం పెరిగి రాంపూర్, ఓబులాపూర్, వడ్డెర కాలనీ, గొర్రె గుండం వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించడమే కాకుండా సమస్య నెలకొన్నప్పుడు రెండు బ్రేకర్ల వల్ల అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించవచ్చని పేర్కొన్నారు, కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్లు మధుసూదన్ గంగారాం మల్యాల ఏడి మహేందర్ రామన్నపేట అకునూరి శ్రీనివాస్ , పి టి ఆర్ ఏ ఈ రహీం మాధవి ఎంఆర్ ప్రొటెక్షన్ ఏఈ శ్రీనివాస్ తో పాటు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు,

వేములవాడ వార్త

# మర్రిపల్లి రైస్ మిల్లులపై ఆకస్మిక తనిఖీ

రైతులకు భరోసా ఇచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- కొనుగోలు వేగవంతానికి ఆదేశాలు

**వేములవాడ రూరల్-ప్రభాతవార్త:**

వ్తేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలోని రైస్ మిల్లులను ప్రభుత్వ విప్ ..ఆది శ్రీనివాస్.. ఆకస్మికంగా తనిఖీ చేసి, ధాన్యం కొనుగోలు మరియు మిల్లింగ్ ప్రక్రియలపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ఆలస్యం కావడంతో సొంత ట్రాక్టర్లతో వచ్చిన రైతులు రోజుల తరబడి వేచి ఉండాల్సి న పరిస్థితిని విప్ ప్రత్యక్షంగా గమనించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేసిన విప్, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ధాన్యం దిగుమతిలో జాప్యం చేస్తే మిల్లర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. విప్ మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైతే అదనపు లారీలు, వ్యాన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు ట్రాక్టర్లతో ధాన్యం తరలిస్తున్న దృశ్యాలు గమనించామని, వారికి ఇబ్బంది తలెత్తకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందన్నారు. అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. మిల్లులలో దిగుమతి చేసిన ధాన్యాన్ని ప్రాసెస్



చేసి, మిగిలిన నిల్వ కోసం గోదాముల ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. జిల్లా కేంద్రంలోని ఆపరల్ పార్క్ గోదామును వినియోగంలోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నారని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని విప్ పేర్కొన్నారు. ఈ తనిఖీ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు కూడా పాల్గొన్నారు. వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, రూరల్ మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్, డైరెక్టర్ మానుపాటి పరశరాములు, మరియు రంగు వెంకటేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు. ఈ తనిఖీతో మిల్లర్లలో చురుకుదనం పెరిగి, ధాన్యం దిగుమతి ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి ఘన సన్మానం

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రం గంగనర్స య్య ను బుధవారం పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రుద్రంగి మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేసి కాంగ్రెస్ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎర్రం గంగనర్స య్య నాయకత్వంలో రుద్రంగి మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నూతన అధ్యక్షుడు ఎర్రం గంగనర్స య్య మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మంజుల రాజు గుగులోత్ సరోజ, వినోద్, గుగులోత్ మదన్ నాయక్, బానోత్ రమేష్ నాయక్, గుగులోత్ రమేష్, రాజు, గుగులోత్ శివ, గుగులోత్ సంతోష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా పాలన

రాజకీయాలు మాని అభివృద్ధికి సహకరించాలి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త;** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం కోనరావుపేట మండలంలోని పల్లిమక్త గ్రామంలో ఎల్లమ్మ గుడి నుంచి కనగర్తి వరకు సుమారు రూ.1.65 కోట్ల సీఆర్ఆర్ నిధులతో నిర్మించనున్న రహదారి పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. గ్రామాల మధ్య రహదారులు మెరుగుపడితే రవాణా సౌకర్యాలు పెరగడంతో పాటు రైతులు, విద్యార్థులు, వ్యాపారులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. జగిత్యాల జిల్లా పొలాస తరహాలో వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఆధునిక రైతు విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, కొత్త సాంకేతిక పరిజ్ఞానం, పంటల నిర్వహణపై శిక్షణ అందించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచడం ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ రంగ బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా, ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను ఎక్కడా ఆపడం లేదని ఆయన విమర్శించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల విస్తరణలో వెనుకడుగు వేయడం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి రాజకీయ పార్టీలతో సంబంధం ఉండకూడదని, ప్రజల అవసరాలే ప్రభుత్వానికి ముఖ్యమని స్పష్టం చేశారు. కొనరావుపేట మండలంలో కొన్ని గ్రామాల్లో అధికార పార్టీకి చెందిన సర్పంచులు లేకపోయినా అభివృద్ధి పనులు సమానంగా చేపడుతున్నామని అన్నారు. అయితే కొందరు వ్యక్తులు కావాలనే రాజకీయ విమర్శలు చేస్తూ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ రహదారి నిర్మాణంతో పల్లిమక్త, కనగర్తి గ్రామాల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గి గ్రామీణ ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం లభించనుంది. స్థానిక ప్రజలు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేశారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండలంలో కనగర్తి శివారులోని రైస్ మిల్లులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.. ధాన్యం కొనుగోల ప్రక్రియ, మిల్లింగ్ సక్రమంగా జరుగుతుందో లేదోనని పరిశీలించారు.. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు... మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహించి రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు...ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చేపూరి గంగాధర్, ఫిరోజ్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్

నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ

చందుర్తి / ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం భూమి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలే దేశానికి పట్టు కొమ్మలని, గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు, అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చందుర్తి మండలం మల్యాల గ్రామంలో పర్యటించినప్పుడు ప్రాజెక్టుల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు, అందులో భాగంగానే 2009 సంవత్సరానికి ముందు బండపల్లి, మల్యాల, జోగాపూర్ రిజర్వాయర్ల ను నిర్మించినట్లు గుర్తు చేశారు, బండపల్లి గ్రామానికి అదనపు బస్సు సౌకర్యం, వడ్డెర కాలానికి సిసి రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు, గ్రామంలో మిగిలిపోయిన పనులను విడతలవారీగా పూర్తి చేస్తామన్నారు, ఎన్నికల ముందు ఇచ్చిన ఐదు గ్యారెంటీలను అమలు చేశామని, త్వరలో మరో గ్యారంటీ అర్హులందరికీ నూతన పెన్షన్ అందిస్తామని తెలిపారు, రెండవ విడత ఇందిరమ్మ గృహ నిర్మాణాల కార్యక్రమం త్వరలోనే ప్రారంభమవుతుందని తెలిపారు, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకు వెళ్తున్నారన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటక మల్లేశం, తహసిల్దార్ భూపతి, ఎంపీడీవో రాధ, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపంటి రామస్వామి ఉప సర్పంచ్ ఇసాక్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుగుల లచ్చిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

-బిజెపి మండల అధ్యక్షుడు బాలాజీ

ప్రభాత వార్త కోనరావుపేట:

రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న వడ్ల కొనుగోలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కోనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ .ఈ సందర్భంగా మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాలలో ఇప్పటికే నిల్వ ఉన్న ధాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. లేదంటే భారతీయ జనతా పార్టీ రైతులకు అండగా నిలిచి ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి జలందర్, ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, సోషల్ మీడియా మండల కన్వీనర్ లంబ వేణు, కార్యవర్గ సభ్యులు కడార్ల వికాస్, సీనియర్ నాయకులు జింక వెంకటి, అబ్బసాని రాములు, మోత్కు మోహన్, చల్ల జితేందర్ రెడ్డి, పొన్నం మహేష్, దూర్ల శంకర్ తదితర నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# జూన్ రెండు లోపు ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలి

ఇందిరమ్మ గృహాలను పరిశీలించి హౌసింగ్ డీఈ గులాం దస్తగిరి



**రామగిరి ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ రెండో తేదీ లోపు పూర్తి చేయాలని రామగుండం, మంథని ఏరియా హౌసింగ్ డి ఈ గులాం దస్తగిరి అన్నారు.బుధవారంరామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామములో నిర్మితమవుతున్న పలు గృహాలను పరిశీలించారు. మొదటి విడత రూ.లక్ష, రెండో విడత రూ.లక్ష, మూడో విడత రూ. 1.40 లక్షలు, నాలుగో విడత రూ.లక్ష, ఈజీఎస్ కింద రూ.60 వేలు పేమెంట్ పడుతుందని ఆయన తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి మొత్తం 5 లక్షలు ప్రభుత్వము ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వము కొన్ని మార్పులు చేసి బిల్లు పేమెంట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా ఇంటి చుట్టూ ప్లాస్టింగ్ చేయడము, రెండు దర్వాజాలు పెట్టడం, చుట్టూ తెల్ల కలర్ వేయడము పూర్తి చేస్తే రూ. ఒకటి రూ1.40 లక్షల పేమెంట్, ఆఖరి బిల్లుగా చేయడం జరుగుతుందని తెలిపారు. రత్నాపూర్ లో 328 గృహాలకు మంజూరు ఇవ్వగా, 231 మంది లబ్ధిదారులు నిర్మించకపోవడం వలన గృహాల ప్రొసీడింగులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రద్దు చేశారని ఆయన తెలిపారు. 97 గృహాలు నిర్మాణము జరుగుతుందని తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఈయన వెంట స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, హౌసింగ్ ఏఈ ఎన్.రేఖ, పంచాయతీ సెక్రెటరీ గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గడువు ముగిసిన మజా పానీయం తాగి.. అస్వస్థతకు గురైన బాలుడు..

ఆసుపత్రికి తరలింపు.. కేసు నమోదు..



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజు రాబాద్ నియోజకవర్గంలోని హుజురా బాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంద కుంట, కమలాపూర్ మండలాలలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవ డంతో సంబంధిత మండలాల మున్సి పాలిటీల అధికారులు, రెవెన్యూ అధి కారులు హోటళ్లు, కూల్‌డ్రింక్ షాపులు, బేకరిలపై దృష్టి సారించకపోవడంతో సంబంధిత వ్యాపారాలు చేసే యజమానులు డేట్ ఎక్స్పైర్ అయినటువంటి కూల్‌డ్రింక్‌లు, తినుబండరాలు అమ్మకాలు జరుపుతుండడంతో వందలాది మంది అనారోగ్యానికి గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. అందులో భాగంగానే బుధవారం హుజురాబాద్ పట్టణ పరిదిలోని బోర్నపల్లి, ఇప్పల్ నర్సింగపూర్ గ్రామాలలో డేట్ ఎక్స్పైరీ అయిన కూల్‌డ్రింగ్ తాగిన బోర్నపల్లి గ్రామానికి చెందిన చల్లూరి ప్రియాంక, తన కుమారుడు సాయిచందన్‌తో కలిపి మజా కూల్‌డ్రింక్ తాగి అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలైన సంఘటన నర్సింగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. బోర్నపల్లి గ్రామం నుండి నర్సింగపూర్ గ్రామానికి చుట్టపుచూపుగా వెళ్లిన ప్రియాంక సాయిచందన్‌లు నర్సింగపూర్ గ్రామంలో పిల్లి మల్లయ్య కిరాణ దుకాణంలో తన కుమారుడి కోసం మండుతున్న ఎండ నుండి ఉపశమనం పొందడానికి ఆఫ్ లీటర్ మజా బాటిల్‌ను కొనుగోలు చేసారు. ఆ కూల్ డ్రింక్ తాగిన కొద్దిసేపటికి బాలుడు కడుపునొప్పతో విలవిలలాడుతూ కుప్పకూలిపోయాడు. వెనువెంటనే సాయిచందన్‌ను హుటాహుటిన ఆటోలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆసుపత్రి వైద్యులు తీరా పరిశీలిస్తే.. కూల్ డ్రింక్ బాటిల్‌పై ఉన్న గడువు మార్చి 12న ముగిసిపోవడంతో ఆ శీతల పానియం విషంగా మారిపోయింది. సంబంధిత కిరాణాషాపు వ్యాపారి గడువు ముగిసినప్పటికి సొమ్ము చేసుకోవాలన్న కక్కుర్తితో పానియం అమ్మడం ప్రజలకు ప్రాణసంకటంగా మారింది.

**ఆసుపత్రిలో అత్యవసర చికిత్స..**

డేట్ ముగిసిన కూల్‌డ్రింక్ తాగడం తీవ్ర అస్వస్థతకు గురైన సాయిచందన్ ప్రస్తుతం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నాడు. బాలుని ఆరోగ్యంగా స్థిరంగా ఉందని, మరో 24గంటలు అబ్జర్వేషన్‌లో ఉంచి చికిత్స అందిస్తే కానీ, బాలుడిని ప్రాణప్రాయం నుండి బయటపడుతాడని ఆసుపత్రి వైద్యులు వెల్లడిస్తున్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలు నమ్మకంతో కిరాణాషాపులు, పాన్‌షాపులు, కూల్‌డ్రింక్ షాపులలో కొనుగోలు చేస్తే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గడువు ముగిసిన మజా బాటిల్‌ను విక్రయించి తన బిడ్డ ప్రాణాల మీదికి తెచ్చిన ఇప్పల్ నర్సింగపూర్ గ్రామ కిరాణాషాపు యజమాని పిల్లి మల్లయ్యపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ బాలుని తల్లి ప్రియాంక స్థానిక హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ కాలం చెల్లిన నిత్యవసరాలు, కూల్‌డ్రింక్స్ విక్రయించే దుకాణాలపై కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని కఠినమైన చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్ఎఫ్‌సీఎల్‌లో అక్రమాలపై విజిలెన్స్‌కు ఫిర్యాదు

తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులపై

చర్యలు తీసుకునే వరకు పోరాటం

వడ్లకొండ మహేందర్ గౌడ్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆర్ఎఫ్‌సీఎల్ సంస్థలో కార్మికుల దోపిడీతో పాటు భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని ఎన్‌హెచ్ఆర్‌సీ నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూవ్‌మెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మహేందర్ గౌడ్ ఆరోపించారు. సంస్థ ప్రారంభమైన నాటి నుంచి ఉద్యోగాల పేరిట నిరుపేదలను నమ్మించి మోసం చేస్తున్నారని విమర్శించారు.ప్రస్తుతం సరిపడా కార్మికులు లేకపోయినా తక్కువ మంది కార్మికులతోనే అధిక పనిభారం మోపుతున్నారని, కార్మికుల సమస్యలపై మేనేజ్‌మెంట్ స్పందించడం లేదన్నారు. కార్మిక హక్కులను పూర్తిగా విస్మరిస్తున్నారని ఆరోపించారు.సంస్థలోని డ్రమ్ములు, స్క్రాప్, పాత మెటీరియల్, ఎలక్ట్రానిక్ మోటార్లు, గ్యాస్ కట్టర్లు, కంట్రోల్ వాల్వులు, పైపులు, కేబుల్స్, నట్‌బోల్ట్స్ తదితర వస్తువులను అధికారిక టెండర్లు లేకుండానే అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో పలు విభాగాల అధికారుల సహకారం ఉందని ఆరోపించారు. సంబంధిత టెండర్ వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.స్టోర్స్, పర్చేస్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, హెచ్ఆర్, సివిల్, సేఫ్టీ అండ్ ఫైర్, ఫైనాన్స్ విభాగాల అండదండలతో ఈ వ్యవహారం కొనసాగుతోందని పేర్కొన్నారు.గత మూడు సంవత్సరాలుగా ఆర్‌టీఐ ద్వారా సమాచారం కోరుతున్నప్పటికీ అధికారులు కావాలనే తప్పుడు సమాచారం ఇస్తూ అసలు విషయాలను దాచిపెడుతున్నారని ఆరోపించారు. అక్రమాలకు సంబంధించిన పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని తెలిపారు.త్వరలోనే అన్ని ఆధారాలతో ఢిల్లీ విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేసి పూర్తి స్థాయి విచారణ జరిపిస్తామని మహేందర్ గౌడ్ స్పష్టం చేశారు. ఆర్ఎఫ్‌సీఎల్‌లో జరుగుతున్న అవినీతిని బహిర్గతం చేస్తామని హెచ్చరించారు.తప్పుడు సమాచారం ఇచ్చి నిజాలను కప్పిపుచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గబోమని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చివరి వరకు పోరాడతామని మహేందర్ గౌడ్ తెలిపారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**జూలపల్లి, ప్రభాతవార్త:**తెలుకుంట గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం పొలాస వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు సూచించిన ముఖ్యమైన అంశాలు సేంద్రియ ఎరువుల ప్రాధాన్యత యూరియా వంటి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, నేల సారాన్ని పెంచే పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ,జనుము సాగుపై దృష్టి సారించాలని కోరారు.దీనివల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.పెట్టుబడి తగ్గింపు అధిక దిగుబడి శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా అనవసరపు ఖర్చులను తగ్గించుకోవచ్చని,తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ రమేష్ వివరించారు.ఈ కార్యక్రమంలో తేలుకుంట గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్,ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి ,మార్కెట్ డైరెక్టర్లు కందుకూరి అంజయ్య,మంద రమేష్,వార్డు సభ్యులు, ఏఈఓ జి. కిరణ్మయి రైతులు పాల్గొన్నారు.సదస్సు ముగింపులో రైతులు తమ సాగు సమస్యలపై శాస్త్రవేత్తలతో చర్చించి, సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# మంథని వార్త

## ట్రస్ట్ సహకారంతో బాధితునికి ఉచిత కృత్రిమ కాలు పంపిణీ

**రామగిరి ప్రభాతవార్త**



రామగిరి మండలం బేగంపేట్ గ్రామానికి చెందిన ఉదరి కొమరయ్య కు హైదరాబాద్ భగవాన్ మహావీర్ ట్రస్ట్ సహకారంతో బాధితునికి ఉచితంగా కృత్రిమ కాలు అమర్చారు. బాధితుడు ఊదరి కొముర య్యఇన్ఫెక్షన్ కారణం వల్ల తన కుడి కాలు కోల్పోవడం జరిగింది. బాధితుని భార్య స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలుగా పనిచేస్తూ ఉంది ఈ విషయం పాఠశాల గణిత ఉపాధ్యాయుడు మల్కా రామకృష్ణ రావు దృష్టికి తీసుకెళ్లగా వారు బాధితుని స్థితిని గమనించి ఆలయ ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కృత్రిమ కాలు కోసం ఆలయ ఫౌండేషన్ చైర్మన్ పరికిపండ్ల నరహరి ఆదేశాల మేరకు ఆలయ ఫౌండేషన్ సభ్యులు కీర్తి నాగార్జున (డి వై సి ఈ ఓ, ఆలయ ఫౌండేషన్) మరియు మిట్టపల్లి రాజేందర్ (అడిషనల్ సీఈఓ) ను సంప్రదించగా ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ చొరవతో హైదరాబాద్ భగవాన్ మహావీర్ ట్రస్ట సహకారంతో బాధితునికి ఉచితంగా కృత్రిమ కాలు అమర్చడం జరిగింది.ఈ సహాయం చేసిన ఐఏఎస్ పరికిపండ్ల నరహరి కీ బాధితుడు కొముర‌య్య కుటుంబ సభ్యులు మరియు పాఠశాలలో ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వార్తకు స్పందన
## మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని సందర్శించిన డిఎంఓ

**మంథని ప్రభాతవార్త:**



మంథని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వార్తాపత్రికలో వచ్చిన కథనానికి స్పందించి జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి బుధవారం మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పనితీరును సమీక్షించారు. విధులకు సక్రమంగా హాజరు కాని వారి పైన త్వరలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించిన హాజరు రిజిస్టర్ ను ఏర్పాటు చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న ఉన్నారు.

## నూతన ట్రాన్స్ఫర్ ఏర్పాటుతో లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం

సర్పంచుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

**రామగిరి ప్రభాతవార్త:**



రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో 15కేవీ ట్రాన్స్ ఫార్మర్ లో ఓవర్ లోడ్ కారణంగా సమస్య తలెత్తి విద్యుత్ నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడడంతో వెంటనే స్పందించిన సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య డీఈ, ఏఈతో మాట్లాడి విద్యుత్తును పునరుద్ధరించారు. అంతేకాకుండా లో వోల్టేజ్ సమస్యలతో గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారం కోసం నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను కోరడంతో బుధవారం సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు నూతన 25 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ భాగ్యలక్ష్మి కొమురయ్య కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేందర్ రెడ్డి, లైన్మెన్ రమేష్ జేఎల్ఎం అంజి. వార్డు సభ్యులు పుల్లెల సుజాత, శశికుమార్ పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం

## -బీఆర్ఎస్ నాయకులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన మక్కలకు సరైన సమయంలో కొనుగోలు సదుపాయం కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. బుధవారం మండలంలోని నందిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న మక్కల కొనుగోలు కేంద్రాన్ని వారు పరిశీలించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి రైతులు మక్కలు తీసుకువచ్చి నెలరోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ తూకం ప్రక్రియను వేగవంతం చేయకపోవడం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. ప్రస్తుతం కేంద్రం వద్ద సుమారు 20 లారీల మక్కలు తూకానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం గన్ని సంచులు కూడా సమృద్ధిగా అందించలేదని ఆరోపించారు. ఇప్పటివరకు కేవలం రెండు లారీల మక్కలను మాత్రమే కొనుగోలు చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.కొనుగోలు కేంద్రాలను అధికార పార్టీ నాయకులు ఆట్టహాసంగా ప్రారంభించడం తప్ప రైతుల సమస్యలపై ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. వర్షాలు పడే అవకాశం ఉండటంతో రైతులు రాత్రింబవళ్లు మక్కల కుప్పల వద్దే కాపలా కాస్తూ ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో మాజీ మంత్రి చరవాణి ద్వారా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.



సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి అవసరమైన గన్ని సంచులు, హమాలీలను ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్,మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,మాజీ మార్కెట్ చైర్మన్ హన్మండ్లు,శంకర్రావుపేట సర్పంచ్ గోలి గంగారెడ్డి,మాజీ సర్పంచ్ లు అలిశెట్టి రవీందర్ ,నల్ల శ్యామ్,మాజీ ఉపసర్పంచ్ ఎడమల మల్లారెడ్డి,బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షుడు ఆవారి చందు గ్రామ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## మృతుడి కుటుంబానికి మిత్రుల సాయం రూ.45 వేలు

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణానికి చెందిన తోగేటి వాసు అనే యువకుడు కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా,అతని చిన్ననాటి స్నేహితులు రూ.45 వేలు సేకరించి మృతుడి తల్లికి అందించారు. కొద్ది రోజుల క్రితం ధర్మపురి శివారుణ జరిగిన రోడ్డు ప్రమాదంలో వాసు అక్కడికక్కడే మృతిచెందాడు.తనతో కలిసి చదువుకున్న 20082010 ఇంటర్మీడియట్ మిత్రబృందం సభ్యులు కలిసి రూ.45 వేలు సేకరించి వాసు తల్లి వరలక్ష్మికి అందించారు.తమ స్నేహితుడు రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గడప గణేష్, ప్రశాంత్,అనిల్ కుమార్, రంజిత్,గంగరాజన్, వినోద్ కుమార్,మహేష్ ,వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## జాతీయ రహదారిపై రైతుల రాస్తారోకో

ధర్మపురి,ప్రభాతవార్త



వరి ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరుగుతుందంటూ మండలంలోని దొంతాపూర్ గ్రామానికి చెందిన రైతులు ధర్మపురి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా జాతీయ రహదారిపై బుధవారం ధర్నా నిర్వహిస్తూ, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కొనుగోళ్లలో తీవ్ర జాప్యంతో తాము ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించి కొనుగోళ్లు త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో నిర్వహించడంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు సంఘటన స్థలం చేరుకొని వారిని సముదాయించి రాస్తారోకోను విరమింప చేశారు.

## జాబ్ మేళా విజయవంతం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాలలోని ఎస్కే ఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో బుధ వారం నిర్వహించిన జాబ్ మేళా విజయవంత మైంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా జిల్లా యువజన, క్రీడాశాఖ జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ రాజా గౌడ్ మాట్లాడుతూ,నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగ సాధనకు కేవలం విద్యాభ్యాసమే సరిపోదని,యువత తప్పనిసరిగా సాఫ్ట్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం,సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.కంపెనీల అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటేనే ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. అనంతరం జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్తెమ్మ మాట్లాడుతూ,నేడు పరిశ్రమలకు అవసరమైన ప్రతిభ కలిగిన అభ్యర్థుల కోసం అనేక సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని, నైపుణ్యం ఉన్న అభ్యర్థులకు ఉద్యోగాల కొరత లేదని తెలిపారు.ఈ జాబ్ మేళాలో కేవల్ టెక్నికల్ సర్వీసెస్, ఫోన్‌పే, కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్,నివా బుపా ఇన్సూరెన్స్, ప్రీమియర్ హెల్త్ కేర్ సర్వీసెస్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. మొత్తం 60 మంది ఉద్యోగార్థులు ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ. అశోక్ మాట్లాడుతూ,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కళాశాల వేదికగా ఇలాంటి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. డీవైఎస్‌వో డాక్టర్ రవికుమార్,వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ.శ్రీనివాస్, ఎన్‌సీసీ అధికారి,టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ లెఫ్టినెంట్ డాక్టర్ పి.రాజు,అధ్యాపకులు కె. శ్రీనివాస్,అంకం గోవర్ధన్, కె.సురేందర్,డాక్టర్ జి.వి.ఆర్ సాయి మాధుకర్,రాజిత,ప్రమోద్, దివ్యారాణి,కవిత,డాక్టర్ మహేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో ఎన్‌సీసీ క్యాడెట్లు,ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

## బీర్పూర్ మండల ప్రజలకు ఎస్.ఐ హెచ్చరిక

బైక్‌ల నుండి నగదు మాయం చేస్తున్న దొంగల ముఠా!

బీర్ పూర్ ప్రభాత వార్త.



బ్యాంకులు లేదా ఏటీఎంల నుండి నగదు విత్ డ్రా చేసే వినియోగదారులు అత్యంత అప్రమ త్తంగా ఉండాలని బీర్పూర్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ ఐ) రాజు మండల ప్రజలను హెచ్చరించారు. పొరుగున ఉన్న మెట్పల్లి పట్టణంలో గత రెండు రోజులుగా ఒక ప్రమాదకరమైన దొంగల ముఠా సంచరిస్తూ ప్రజల సొమ్మును దోచుకుంటోందని ఆయన తెలిపారు. దొంగల టార్గెట్ ద్విచక్ర వాహనాలు అని మెట్పల్లిలో బ్యాంకులు, ఏటీఎంల పరిసర ప్రాంతాల్లో మాటు వేస్తున్న ఈ ముఠా.. ప్రజలు నగదు విత్ డ్రా చేసి తమ వాహనాలలో (ముఖ్యంగా ద్విచక్ర వాహనాల్లో) పెడుతుండటాన్ని గమనిస్తోంది. బాధితులు కాస్త ఏమరపాటుగా ఉన్న సమయంలో బైక్ లాకెలను తీసి లేదా డిక్కీలను పగలగొట్టి క్షణాల వ్యవధిలో నగదును కాజేస్తున్నారు అన్ని తెలిపారు.గత రెండు రోజుల్లోనే మెట్పల్లిలో ఇటువంటి రెండు పెద్ద దొంగతనం కేసులు నమోదయ్యాయి కావున బీర్పూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కీలక సూచనలు చేశారు.బ్యాంకులు నుండి నగదు తీసుకున్న తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ డబ్బును బైక్ డిక్కీలలో లేదా హ్యాండిల్కు తగిలించే బ్యాగులలో పెట్టవద్దు. విత్ డ్రా చేసిన నగదును నేరుగా, సురక్షితంగా మీ వెంట మాత్రమే ఇంటికి తీసుకువెళ్లాలని బ్యాంకు పరిసరాల్లో గానీ, రోడ్లపై గానీ ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తూ కనిపిస్తే వెంటనే అలర్ట్ అవ్వాలి అన్నారు.బీర్పూర్ మండల ప్రజలు కూడా ఈ తరహా మోసాల బారిన పడకుండా ముందస్తుగా జాగ్రత్త పడాలని ఎస్.ఐ సూచించారు. మండలంలోని గ్రామా పరిసర ప్రాంతంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. "అప్రమత్తతే మీ ధనానికి రక్ష" అని పోలీసులు స్పష్టం చేశారు.

## మందుల దుకాణాల బంద్ ప్రశాంతం

ధర్మపురి,ప్రభాతవార్త





ఆన్లైన్‌లో మందులను అమ్మడాన్ని అనుమతించకూడదని డిమాండ్ చేస్తూ మందుల షాప్స్ నిర్వాహకులు తలపెట్టిన బంద్ కార్యక్రమాన్ని బుధవారం ప్రశాంతంగా ముగిసింది. మందుల షాప్స్ నిర్వాహకులు రోజంతా తమ షాప్ లను మూసివేశారు.అలాగే ధర్మపురి పట్టణంలోని ప్రధాన రహదారులపై బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా షాప్స్ నిర్వాహకులు మాట్లాడుతూ ఆన్లైన్ లో మందులను అమ్మడాన్ని నిలిపివేయాలని, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్ లను నిలిపివేయాలని, నకిలీ మందులను అరికట్టాలని డిమాండ్ చేశారు. మందులను డోర్ డెలివరీ చేసే పద్ధతిని నిలిపివేయాలని, జి ఎస్ ఆర్ (ఇ) నోటిఫికేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

### ప్రభుత్వ విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్డీఓ

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను వేములవాడ నూతన ఆర్డీఓగా ఇటీవల బదిలీపై వచ్చిన కెవిఎస్‌బి కుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం వేములవాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసి మొక్కను అందజేశారు.

# మల్యాలలో ఈత వనం దగ్ధం

చందుర్తి : ప్రభాతవార్త

అకస్మాత్తుగా మంటలు చెలరేగి ఈత వనం దగ్ధమైన సంఘటన చందుర్తి మండలం మల్యాల జోగాపూర్ గ్రామ శివారులో బుధవారం జరిగింది. మల్యాల పరిధిలోని ప్రభుత్వ స్థలంలో ఈతవనం పెంచుతున్నారు. సాయంత్రం సమయంలో ఈతవనంలో ఉన్నట్టుండి ఒక్కసారిగా మంటలు చెలరేగి చెట్లు కాలిపోతుండటంతో స్థానికులు మంటలను ఆర్పివేసారు.



అప్పటికే దాదాపు వందలాది చెట్లు, మొక్కలు కాలిపోయాయి. అందులో కొన్ని పాక్షి కంగా దెబ్బతిన్నవి. ఇది ఇలా ఉండగా బండపల్లి గ్రామంలో బుధవారం పంట పొలంలో వరిగడ్డి అగ్నికి ఆహుతైంది, మంటలు చెలరేగడంతో ప్రమాదం జరిగే పరిస్థితి ఉండడంతో సర్పంచి కటకం మల్లేశం ఫైర్ స్టేషన్ కు సమాచారం ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పివేశారు.

# విద్యాలయాల భవనాలు త్వరగా పూర్తి చేయాలి

## -బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



రాష్ట్రంలో విద్యాలయాల భవనాలు త్వరగా పూర్తిచేయాలని చల్లగా వాళ్ళందరిలోనే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ కు 20 ఎకరాలు కేంద్రీయ విద్యాలయానికి 5 ఎకరాలు కేటాయించడానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకోవాలని బి ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మాజీ మంత్రి వర్యులు బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటి పర్తి జీవన్ రెడ్డి, జెడ్పీ మాజీ ఛైర్పర్సన్ దావా వసంత,లోక బాపురెడ్డి, ప్రియాంక ప్రవీణ్, మున్నా, వెంకటేశ్వర రావుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూబీ ఆర్ అంబేడ్కర్ ఆలోచనకు అనుగుణంగా కెసిఆర్ విద్య, వైద్యానికి ప్రాధాన్యం ఇచ్చేందుకు అన్ని వర్గాల ప్రజలకు రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు 296 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉంటే, తెలంగాణ ఏర్పాటు తర్వాత 613 రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేశారు.రెండున్నరేళ్ల కాలం గడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి రెసిడెన్షియల్స్కు కు శాశ్వత భవనాలు ఏర్పాటుచేయాలని ఆలోచన కూడా చేయలేదుకెసిఆర్ నూతన్ జిల్లాలు ఏర్పాటుచేసి ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల, అనుబంధంగా ఆస్పత్రులు మంజూరు చేశారు.హైదరాబాద్ కు నలువైపుల నాలుగు టీమ్ ఆస్పత్రులు ఏర్పాటు చేశారు.గత ప్రభుత్వం ప్రారంభించిన పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత సీఎం పై ఉంది.గత ప్రభుత్వ పాలనలో ఏర్పాటుచేసిన రెసిడెన్షియల్ స్కూల్స్ లో వసతులు కల్పించకుండా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ తెర పైకి తీసుకు వచ్చారు.గతంలో కొనసాగుతున్న స్కూళ్లకు అనుగుణంగా యంగ్ ఇండియా స్కూల్స్ అదనంగా ఏర్పాటు చేస్తున్నారని భావిస్తే.. సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వడం లేదు.గతంలో కేసీఆర్ ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ స్కూళ్లు. కొనసాగిస్తూ, యధావిధిగా వసతులు కల్పిస్తే ఎక్కడ కెసిఆర్ కు పేరు వస్తుందో అని వసతులు కల్పించడం లేదు..మౌలిక సదుపాయాలు మెరుగు పర్చడానికి ఏవిధమైన చర్యలు చేపట్టలేదు..శాశ్వత భవనాలు నిర్మించకపోవడం పై ప్రజల్లో అనుమానాలు రేకెత్తుతున్నాయి.నిరుద్యోగులు నూతన ఉద్యోగాలు కల్పిస్తారని భావిస్తుంటే వెల్లడించడం లేదు..యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ విది విధానాలు ఏమిటి..బోధన నియామకాలు ఎలా చేస్తారు.. గత రెసిడెన్షియల్ స్కూళ్ళు యధావిధిగా కొనసాగిస్తూ, స్థానికంగా శాశ్వత నిర్మాణాలు చేపట్టాలి అన్నారు.ఒక్కో పాఠశాల నిర్మాణం కోసం 200 కోట్ల చొప్పున 20 వేల కోట్లు వేచిచూస్తున్నారు. రేవంత్ రెడ్డి కనుసన్నల్లో కాంట్రాక్ట్ పనులు కొనసాగేల, స్థానిక రెసిడెన్షియల్ పాఠశాలు నిర్మాణాలు చేపట్టకుండా రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ విధి విధానాలు ప్రకటించాలి.. నియామకాలు ప్రక్రియ వెల్లడించాయి..రాజ్యంగా నిబంధనలను అనుగుణంగా గురుకుల పాఠశాలలు ఎక్కడికక్కడ శాశ్వత భవనాలు నిర్మిస్తూ విద్యా వ్యాప్తికి కృషి చేయాలి.చల్గల్ లో కేంద్రీయ విద్యాలయానికి 5 ఎకరాలు అవసరమైతే 2 ఎకరాలు మాత్రమే కేటాయించారు.యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కు కనీసం 20 ఎకరాలు అవసరం కాగా, 10 ఎకరాలు కేటాయించారు.జిల్లా కలెక్టర్, మంత్రి కూడా 20 ఎకరాలు కేటాయించాలని కోరితే 10 ఎకరాలు కేటాయించడం ఏమిటి అన్నారు ప్రభుత్వమే ఎమ్మెల్యే కనుసన్నల్లో నడుస్తుండగా, 10 ఎకరాలు కేటాయించడం ఏమిటి..రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేయాలని ఉందా లేదా..ఎమ్మెల్యేకు పాలాభిషేకాలు చేయడం ఎందుకు..20 ఎకరాలు అవసరం అయితే 10 ఎకరాలకు కుదించంబడినందుకా నిలదీశారు.బీ సి, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాలకు స్థానికంగా స్థల సేకరణ చేసి, శాశ్వత భవనాలు ఏర్పాటు చేయడంతో ప్రజల్లో విద్యా ప్రాధాన్యం పెరుగుతుంది.సీఎం రేవంత్ రెడ్డి కి జగిత్యాల పట్ల వివక్షతన.. నిరక్ష్యమ్లా.. అని ప్రశ్నించారు.నా మీద కోపం ఉన్న పర్వాలేదు. ప్రజలు హక్కుగా భావించే హక్కుల పట్ల నిరక్ష్యంల్ల చూపడం సరికాదు.మంత్రి లక్ష్మణ కుమార్ బాధ్యత తీసుకొని యంగ్ ఇండియా స్కూల్ కు 20 ఎకరాలు, కేంద్రీయ విద్యాలయానికి 5 ఎకరాలు కేటాయింపజేయాలి.చల్గల్ లో స్థలం కొరత లేదు..వ్యవసాయ ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించగా వ్యవసాయ పరిశోధనకు మరో 50 ఎకరాలు మిగిలి ఉంటుంది.జగిత్యాలలో ఉద్యానవన యూనివర్సిటీ అవసరం ఉన్నది.. చల్గల్ లో ఉద్యాన వన యూనివర్సిటీ మంజూరుచేయాలని బీ ఆర్ ఎస్ పక్షాన, రైతుల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ సమావేశంలో బి ఆర్ఎస్ నాయకులు దుర్గయ్య గంగాధర్ రమేష్ తదితరు పాల్గొన్నారు

# కారుణ్య నియామకాలపై కారు మబ్బులు

### వేల కుటుంబాల ఆశలు ఆగమాగం..

### జాప్యంపై పెరుగుతున్న ఆందోళనలు

### మెడికల్ బోర్డు నిలిపివేతతో నిలిచిన ఉద్యోగ ప్రక్రియ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల ప్రక్రియ ప్రస్తుతం తీవ్ర జాప్యం మరియు అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఉద్యోగంలో ఉన్న కార్మికులు వైద్య కారణాలతో విధులకు అనర్హులుగా ప్రకటించబడినప్పుడు వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించే విధానమే కారుణ్య నియామకాలు. అయితే తాజాగా సింగరేణి వ్యాప్తంగా మెడికల్ బోర్డు నిర్వహణ నిలిచిపో వడంతో ఈ ప్రక్రియ పూర్తిగా మందగించింది. వైద్య పరీక్షలు లేకపోవడంతో మెడికల్ ఇన్వాలిడేషన్ కేసులు పెండింగ్‌లోనే ఉండిపోతున్నాయి. దీంతో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న కార్మిక కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయి.గతంలో ప్రతి నెలా మెడికల్ బోర్డులు నిర్వహించి అర్హులైన వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేవారు. కానీ ప్రస్తుతం ఆ ప్రక్రియ నిలిచిపోవడంతో వేలాది దరఖాస్తులు కార్యాలయాల వద్దే నిలిచిపోయినట్లు సమాచారం. ఉద్యోగంపై ఆశలు పెట్టుకున్న యువతలో తీవ్ర నిరాశ నెలకొంది.

### గనుల మూతపడటం.. కొత్త అవకాశాలకు బ్రేక్

సింగరేణి సంస్థలో పలు భూగర్భ గనులు మరియు ఓపెన్ కాస్ట్ గనులు దశలవారీగా మూతపడుతున్నాయి. బొగ్గు నిల్వలు తగ్గడం, ఉత్పత్తి వ్యయం పెరగడం, పర్యావరణ పరిమితులు వంటి కారణాలతో కొన్ని గనులను యాజమాన్యం మూసివేసింది. ఈ పరిస్థితుల్లో ఇప్పటికే ఉన్న కార్మికులే అధికంగా ఉన్నారని, కొత్తగా నియామకాలు చేపట్టడం సంస్థకు కష్టసాధ్యమవుతోందనే అభిప్రాయం యాజమాన్యంలో వ్యక్తమవుతున్నట్లు కార్మిక వర్గాలు చెబుతున్నాయి.కొత్త మైనింగ్ ప్రాజెక్టులు కూడా పెద్దగా ప్రారంభం కాకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది. కొత్త గనులు ప్రారంభమైతే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని భావించిన నిరుద్యోగ యువత ఆశలు నెరవేరడం లేదు. ఫలితంగా కారుణ్య నియామకాల ప్రక్రియ మరింత నెమ్మదించింది. ఇప్పటికే దరఖాస్తులు సమర్పించిన కుటుంబాలు తమ భవిష్యత్తుపై అనిశ్చితిలో మగ్గుతున్నాయి.

### ఆర్థిక ఇబ్బందులు.. సంస్థపై పెరుగుతున్న భారం

సింగరేణి సంస్థ ప్రస్తుతం ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోందనే చర్చలు కూడా కారుణ్య నియామకాల జాప్యానికి కారణమవుతున్నాయి. బొగ్గు ఉత్పత్తి తగ్గడం, రావాల్సిన బకాయిలు పెరగడం, నిర్వహణ వ్యయాలు అధికమవడం వంటి పరిస్థితులు సంస్థపై ప్రభావం చూపుతున్నాయని సమాచారం. ఈ నేపథ్యంలో కొత్త ఉద్యోగాలను కల్పించడం సంస్థకు అదనపు ఆర్థిక భారంగా మారుతుందనే అభిప్రాయం యాజమాన్య వర్గాల్లో వినిపిస్తోంది.అయితే కార్మిక సంఘాలు మాత్రం ఈ వాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ భరోసా కల్పించడం సంస్థ నైతిక బాధ్యత అని అవి స్పష్టం చేస్తున్నాయి. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న కుటుంబాలు ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, జాప్యం వల్ల వారి ఆర్థిక పరిస్థితి మరింత దెబ్బతింటోందని సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

### వయోపరిమితి పెంపు నిర్ణయం అమలుపై ఆశలు

గతంలో తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కారుణ్య నియామకాల గరిష్ట వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని 2018 మార్చి 9 నుంచి అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. కరోనా పరిస్థితులు, విజిలెన్స్ విచారణలు మరియు పరిపాలనా ఆలస్యాల కారణంగా వయస్సు దాటిపోయిన అనేక మంది వారసులకు ఈ నిర్ణయం ఊరటనిచ్చేలా మారింది.సుమారు 300 మంది వరకు ఈ సవరణ వల్ల లబ్ధి పొందే అవకాశముందని అప్పట్లో అంచనాలు వ్యక్తమయ్యాయి. అయితే ప్రస్తుతం నియామకాల ప్రక్రియ మందగించడంతో ఆ ప్రయోజనం కూడా పూర్తిగా అందని పరిస్థితి నెలకొంది. మరోవైపు దాదాపు 5 వేల కుటుంబాలు కారుణ్య నియామకాల కోసం ఎదురు చూస్తున్నట్లు కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పెరుగుతున్న అసంతృప్తి నేపథ్యంలో కార్మిక సంఘాలు యాజమాన్యంపై ఒత్తిడి పెంచుతున్నాయి. మెడికల్ బోర్డులను వెంటనే ప్రారంభించి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అవి డిమాండ్ చేస్తున్నాయి. వేలాది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడిన ఈ అంశంపై సింగరేణి యాజమాన్యం మరియు ప్రభుత్వం త్వరిత నిర్ణయం తీసుకోవాలనే అభిప్రాయం కార్మిక వర్గాల్లో బలంగా వ్యక్తమవుతోంది

# అక్రమాలకు అడ్డుకట్ట..

### -ముప్పేట దాడులు చేస్తున్న జమ్మికుంట పోలీసులు..

### -8గంటల్లో.. కాటన్ సెర్చ్‌లు, పత్రాలు లేని వాహనాల స్వాధీనం..

### -43డ్రంక్ డ్రైవ్‌లు, 30పిట్టి కేసులు..

### -12 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత.. బెంబెలెత్తుతున్న అక్రమార్కులు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



అసలే ఉత్తర తెలంగాణ ప్రాంతంలో అతిపెద్ద వ్యాపార కేంద్రం.. అందులోను బలార్షా- ఖాజీపేట సెక్షన్‌ల మధ్య రైల్వే, రవాణా సౌకర్యం, ఠాణా పరిధిలో రెండు రైల్వే స్టేషన్లు, నిత్యం జమ్మికుంట పట్టణంలో కొత్తగా సంచరించేవారి సంఖ్య అధికంగానే ఉంటుంది. దీనికి తోడు మానేరు వాగు ఉండడంతో ఇసుక అక్రమరవాణా, సుదూర ప్రాంతాల నుండి గంజాయి, గుట్కాలాంటి మత్తు పదార్థాలు రవాణా, అప్పుడప్పుడు జరుగుతూ ఉంటాయి. మండుతున్న ఎండల్లో మందుబాబులు చల్లని మద్యం కోసం ఆరుబయట మద్యం సేవించి, వాహనాలు నడుపుతుండడంతో ఈ మధ్య కాలంలో హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని జమ్మికుంట, వీణవంక పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పలు ప్రమాదాలు జరిగి మృత్యువాత పడ్డారు. ఒక్కసారిగా దృష్టి సారించిన పోలీసులు గత మూడు రోజులుగా జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అనుమానస్పద గ్రామాలలో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేసి బుధవారం విలాసాగర్, తనుగుల, గండ్రపల్లి గ్రామాలలో ఒక్కసారిగా కాటన్ సెర్చ్ చేసి గ్రామాలను దిగ్బందం చేసి ముప్పేట దాడులు నిర్వహించడంతో అక్రమార్కులకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణగౌడ్, హుజురాబాద్ రూరల్ సిఐ శ్రీనివాస్, సైదాపూర్ ఎస్సై స్వాతి, హుజురాబాద్ ఎస్సై యూనస్, జమ్మికుంట ఎస్సై రవిల ఆధ్వర్యంలో నలుదిక్కుల దాడులు నిర్వహించడంతో 48గంటల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 12 ఇసుక ట్రాక్టర్లు, ఎలాంటి దృవపత్రాలు లేని 12 ద్విచక్ర వాహనాలు, రెండు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇది ఇలా ఉండగా జమ్మికుంట పట్టణ కేంద్రంగా హుజురాబాద్, వీణవంక, ఇల్లందకుంట, దారుల్లో వెళ్లే వాహనదారులను డ్రంక్ ఆండ్ డ్రైవ్ నిర్వహించి 43మందిపై కేసులు నమోదు చేసారు. దీనితో పాటు పోలీసుల విధులకు ఆటంకం కల్గిస్తూ జనసముహం ఉన్న ప్రదేశాలలో శాంతి భద్రతలకు విఘాతం కల్గించిన మరో 30మందిపై పిట్టి కేసులు నమోదు చేసారు. దీనితో ఒక్కసారిగా అక్రమార్కులు బెంబెలెత్తిపోతున్నారు. కార్టన్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాల యజమానులను గ్రామాలలో పంచాయితీ కార్యాలయాల వద్ద అందరిని సమావేశపర్చి, జమ్మికుంట సిఐ రామకృష్ణగౌడ్ చట్టపరిధిలో పౌరుడు తన ప్రాథమిక హక్కులతో ఏలా జీవించాలో తన విధులను ఎలా నిర్వర్తించాలో చట్టానికి ఎలా కట్టుబడి ఉండాలో..? అనేక అంశాలపై గ్రామస్తులకు దిశనిర్దేశం చేసారు. మోటర్ వాహన చట్టం ప్రకారం సరైన దృవపత్రాలు లేని వాహనాల వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి ఇన్స్‌రెన్సూ వర్తించక డ్రైవర్‌కు లైసెన్సు లేక యజమానులు ఇబ్బందుల పాలవుతారని సిఐ రామకృష్ణగౌడ్ గ్రామస్తులకు వివరించారు. వాహనాలకు సంబంధించిన దృవీకరణ పత్రాలు వాహనం నడుపుతున్న వ్యక్తికి ఎంత ముఖ్యమో.. వాహనాలకు ఇన్సురెన్స్ అంత ముఖ్యమని ఆయన వారికి హితోపదేశం చేసారు. మద్యం తాగేవారు, తాగిన అనంతరం ఎలాంటి వాహనాలు రోడ్డుపై నడపరాదని, దీని మూలంగా వాహనం నడిపే వారితో పాటు వాహనంలో ఉన్న వారి ప్రాణాలు ఎదురుగా వచ్చే వారి ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంటుందని, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరిత్యా ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందన్నారు. మోటర్ వాహనాలు నడిపే వారు విధిగా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. అక్రమ ఇసుక రవాణా, అక్రమ మత్తు పదార్థాల రవాణాను ప్రభుత్వం ఉక్కుపాదంతో అనిచివేస్తుందని అనుమతులు పొందిన తర్వాతనే ఇసుక తరలించాలని సిఐ రామకృష్ణగౌడ్ వెల్లడించారు. ఈ కార్టన్ సెర్చ్ ఆపరేషన్ దాడులలో నాలుగు పోలీస్ స్టేషన్‌లకు సంబంధించిన 30మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**జగిత్యాల జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల్లో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం అభిమానులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో ఎన్టీఆర్ ఫ్లెక్సీల వద్ద కేకును కట్ చేసి అభిమానులు సంబరాలు చేసుకున్నారుతమ అభిమాన హీరో పుట్టినరోజును పురస్కరించుకుని పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం ముఖ్య ప్రతినిధులు, యువకులు అభిమానులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ వేములవాడ డివిజన్ కమిటీ నియామకం

– చైర్మన్, 25 మంది సభ్యులను కమిటీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ

వేములవాడ, ప్రభాతవార్త:

అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ వేములవాడ డివిజన్ నూతన కమిటీని నియమిస్తూ వ్యవసాయాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ చైర్మన్‌గా చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామానికి చెందిన ముస్కు ముకుంద రెడ్డిగా, 25 మంది కమిటీ సభ్యులుగా నియమించారు. ఆత్మ కమిటీ గ్రామీణ రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను చేరవేయడం లక్ష్యంగా ఈ కమిటీ సమర్ధవంతంగా పని చేస్తోంది. రైతులకు వ్యవసాయంలో నూతన టెక్నాలజీ, పంట నిర్వహణ, నీటి వినియోగం, మార్కెటింగ్ విధానాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నారు. కాగా ఈ నూతన కమిటీకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

## సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసి నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో బుధవారం రోజున నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ తరుపున సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి ఫౌండేషన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, ఉపసర్పంచ్ దావు సంపత్ రెడ్డి ,గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అడ్డగుంట చంద్రయ్య, గౌడ సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోండుగూడెంలో వివాహానికి హాజరైన స్థానిక నాయకులు, కేడీసీసీ జిల్లా మెంబర్

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల పరిధిలోని గోండుగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ నిరుపేద కుటుంబం, స్థానిక ఒకటవ వార్డు మెంబర్ మడవి శ్యామల తిరుపతిల కుమార్తె మీరాజాస్మి వివాహ మహోత్సవానికి స్థానిక గ్రామాల సర్పంచులు మరియు కేడిసిసి జిల్లా మెంబర్ ముప్పాల రామచంద్ర రావు ప్రత్యేకంగా హాజరయ్యారు. పెళ్లికూతురు మీరాజాస్మిని దంపతులను ఆశీర్వదించి, నూతన వధూవరులకు ముందస్తు పెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వధువు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ.. మా ఆహ్వానాన్ని మన్నించి మా ఇంటి వివాహ కార్యక్రమానికి రావడం మాకు ఎంతో సంతోషాన్ని, కొండంత బల నిచ్చిందని" ఆత్మీయంగా పేర్కొన్నారు. ఈ ఆత్మీయ మర్యాదపూర్వక కార్యక్రమంలో గోండుగూడెం గ్రామ సర్పంచ్ పుర్క దీపా కల్పన రాంచందర్, గ్రామ పటేల్ పెంద్రం జలపతి, భీము, మంగేళ సర్పంచ్ బనక సతీష్, స్థానిక సర్పంచులు హరీష్, ఇస్రు, ఉప సర్పంచ్ సీతారాం, చిక్రమ్ బింరావ్, మండాటి సాగర్, చుంచు నరేందర్, చిక్రం శ్రీనివాస్, రాజేష్ లతో పాటు గ్రామ పెద్దలు, ఆదివాసీ యువకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుమానాస్పద వ్యక్తులకు లాడ్జ్ గదులు ఇవ్వొద్దు.. గుర్తింపు పత్రాలు తప్పనిసరి

టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



లాడ్జిలలో గదులు అద్దెకు ఇచ్చే ముందు సంబంధిత వ్యక్తుల వద్ద ఆధార్ కార్డు ప్రూఫ్ జిరాక్స్ను తీసుకోవాలని టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పట్టణ పోలీస్ స్టేషన్ పరిదిలోని లాడ్జ్ యజమానులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నిర్వాహకులు తప్పనిసరిగా పాటించవలసిన భద్రత నిబంధనలు మరియు మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, లాడ్జలలో గదులు కేటాయించే ముందు ప్రతి ఒక్కరి నుండి ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ లేదా ఇతర చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలు తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. వారి పూర్తి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసి భద్రపరచాలని, అవసరమైన సందర్భాల్లో పోలీసులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా, లాడ్జ్ ప్రాంగణం మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రవేశ ద్వారాలు, రిసెప్షన్, పార్కింగ్ ప్రదేశాలు మరియు కారిడార్లలో నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, అవి 24 గంటల పాటు నిరంతరం పనిచేసేలా నిర్వహించాలని తెలిపారు. సీసీ ఫుటేజ్ కనీసం కొంతకాలం భద్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులకు లేదా సరైన గుర్తింపు పత్రాలు లేని వారికి గదులు కేటాయించరాదని స్పష్టం చేశారు. ఇలాంటి నిరక్ష ్యం వలన నేరాలకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉన్నందున లాడ్జ్ యజమానులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీసు శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన లాడ్జ్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. పట్టణ భద్రతలో లాడ్జ్ నిర్వాహకుల సహకారం అత్యంత కీలకమని, ప్రజల రక్షణ కోసం పోలీసు శాఖతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## మహాత్మ గాంధీ జాతీయ బిఉపాధి హామీ పథకం పనులు, చేయూత పెన్షన్ సర్వేను అత్యంత ప్రాధాన్యంగా పూర్తి చేయాలి

పంచాయతీరాజ్ ప్రత్యేక బిప్రధాన కార్యదర్శి దానకిషోర్..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, చేయూత పెన్షన్ సర్వేను అత్యంత ప్రాధాన్యంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, సెర్ఫ్ సీఈఓ దివ్యతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నరేగా పనులు, చేయూత పెన్షన్ సర్వే పురోగతిని సమీక్షించారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ మాట్లాడుతూమహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని, ప్రణాళికలో ఉన్న అన్ని పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జూన్ 30 వరకు మాత్రమే కొనసాగుతుందని, జూలై 1 నుంచి కొత్తగా వీబీజీ రామ్‌జీ పథకం అమల్లోకి రానుందని తెలిపారు.



## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

అధికారుల ప్రతిరోజు పరిశీలించాలి ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 42వ వార్డులో 48 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు పనులను బుధవారం పరిశీలించి, నాణ్యతతో పనులు చేయాలని, త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా 62 కోట్ల తో జగిత్యాల లో అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని పార్కు సంధి దుకాణ దారులు చెత్తను ఇష్టారీతిన పడేయవద్దు...మున్సిపల్ వాహనాలకు అందించాలి. నూతన బి టి రోడ్డు పక్కన వర్షం నీరు పోయే విదంగా ధోనీ మాదిరిగా ఏర్పాటు చేయాలి. అప్పుడే బీటీ రోడ్డు చెడిపోకుండా ఉంటుంది. జగిత్యాల పట్టణంలో ట్రేడ్ అనుమతులు ఇచ్చి రెవెన్యూ పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణం లో నాణ్యతతో పనులు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్య ప్రణవ్ కౌన్సిలర్ నాగరాజు, బొలుసాని శ్రీనివాస్ ఆనంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు సమీండ్ల శ్రీనివాస్, దాసరి ప్రవీణ్, పోతునుక మహేష్, రాజు, కప్పల శ్రీకాంత్, ఈశ్వర్ అనిల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జ్ఞానామృతాన్ని పంచుతున్న బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మ మూడవ రోజుకు చేరిన విష్ణు పురాణ యజ్ఞం

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణం జిల్లా కృష్ణా నగర్‌లోని ఉమా శంకర్ గార్డెన్స్‌లో ప్రముఖ పౌరాణిక, వేద పండితులు, మంచిర్యాల వాస్తవ్యులు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మ చే నిర్వహిస్తున్న విష్ణు పురాణ ప్రవచన కార్యక్రమం బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉదయం వేళ సామూహిక శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం, కలశ నిత్యారాధన ఘనంగా జరిగాయి. యాజమాన్యం ఆధ్వర్యంలో అష్టోత్తర శతనామార్చన, వ్యాస పీఠ ఆరాధనలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం బుర్రా భాస్కర శర్మ విష్ణు పురాణంలోని విశేషాలను వివరిస్తూ అందించిన ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించింది. ఈ పూజా కార్యక్రమాల్లో సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, శ్రీదేవి దంపతులు పాల్గొని దైవ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఊటూరి అశోక్ బాబు, రమాదేవి, ఊటూరి ఓంకార్, నవత దంపతులతో పాటు సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం నిర్వాహకులు భక్తులందరికీ అల్పాహారం, ప్రసాదాలను పంపిణీ చేశారు.

## మిల్లులో ఆన్‌లోడింగ్ త్వరిగతిన పూర్తిచేయాలి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మిల్లులో ఆన్‌లోడింగ్ ప్రక్రియ వేగం చేయాలని వేములవాడ ఆర్డీవో కుమారి అన్నారు. కనగర్తి, మర్తనపేట రైస్ మిల్లులను తనిఖీ చేశారు. రైతులకు ధాన్యం కొనుగోలులో ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. లోడింగ్‌తో వస్తున్న లారీలను వెనువెంటనే ఆన్‌లోడ్ చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. అనంతరం ఇప్పటివరకు మిల్లులో వరిధాన్యం ఎంత వరకు ధాన్యం సేకరణ జరిగింది అనే విషయాలపై ఆరా తీశారు. ఇక్కడ తహసీల్దార్ వరలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## పంట మార్పిడితో సుస్థిర ఆదాయాన్ని పొందాలి

చందుర్తి : ప్రభాతవార్త



పంట మార్పిడితో సుస్థిర ఆదాయాన్ని పొందాలని మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు ఆన్నారు. చందుర్తి మండలం, మూడపల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలుఅన్నదాతలు అవగాహన కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు, వ్యవసాయ. విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సురేష్, మాట్లాడుతూ రైతులు తక్కువ యూరియా వాడకంతో, సాగు ఖర్చులు తగ్గించి, నేల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. సాగు నీటి ఆదా చేసి, భావితరాలకు అందించలన్నారు. సేంద్రియ పద్ధతుల పాటించి, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఆస్వాదించలన్నారు. అవసరం మేరకు రసాయనాలు వినియోగించలన్నారు. ప్రకృతిని రక్షి ంచి, రాబోయే వానకాలం సీజన్ లో పంట సాగు చేసే రైతులు తప్పనిసరిగా సన్న రకాలు సాగు చేయాలన్నారు. తద్వారా ప్రభుత్వం అందించే బోనస్ లబ్ది పొందాలన్నారు. ఆయిల్ పామ్ సాగు వైపు మల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుక మల్లేశ్వరి, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**బీబీనగర్, మే 20 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని గోకుల్ నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా ఉన్న సమస్యను ప్రజల కోరిక మేరకు సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి నరసింహరెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ ఎర్రం మనోహర్,మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, వార్డ్ సభ్యులు కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్, సోమ శివ కుమార్, నెల్లుట్ల శ్రీశైలం, పిట్టల శ్యామల శ్రీనివాస్, బుర్రి సుదర్శన్, ఆకుల దివ్య సాయి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసులు సత్యనారాయణ గౌడ్, సోమ ముత్యాలు, ఓవల్ దాస్ వీరేశం,రోడ్డ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు సామల వేణు, టంటం రఘు, పంజాల సదానంద గౌడ్, గోల్కొండ నరేష్, గోల్కొండ మహేష్, కాలనీవాసులు పాల్గొన్నారు

## గూడూరు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**గూడూరు, మే 20, ప్రభాతవార్త**

మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ బుధవారం గూడూరు మండలంలో పర్యటించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలతో పాటు ప్రారంభోత్సవాలు చేసారు. వివిధ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని రాజనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బ్రాహ్మణపల్లిలోని కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన సంగెపు వీరస్వామి, గూడూరులో మృతి చెందిన తంగెళ్లపల్లి వెంకన్నల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి వారి చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో విధినిర్వహణలో మృతి చెందిన మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన సిఆర్‌పిఎఫ్ జవాన్ బొమ్మగాని శ్రీనివాస్ కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే పరామర్శించి అమర జవాన్‌కు నివాళులర్పించారు. రెండు రోజుల క్రితం నర్సంపేట శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంగంపేట శివారు పాల్యాతండాకు చెందిన భార్యాభర్తలు బోడ రమేష్, పూలమ్మల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వారి చిత్రపటాల వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి అంత్యపుష్కరాలకు కలెక్టర్‌కు ఆహ్వానపత్రిక అందచేత

**జనగామ టౌన్, మే 20 ప్రభాతవార్త :**

శ్రీ సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా దేవాదాయ, ధర్మాదాయశాఖ తరపున అసిస్టెంట్ కమిషనర్ నల్గొండ, పాలకుర్తి ఈవో లక్ష్మీప్రసన్న జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కి బుధవారం ఆహ్వాన పత్రికను అందచేశారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్‌గుట్ట ముఖ్య అర్చక బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, మహేష్, రాజేందర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

ప్రభాత వార్త కోనరావుపేట



పెండింగ్ సమస్యలు పరిష్కరించడం కోసం సమ్మెబాట పడతామని బుధవారం మండల ఐకెపి వివో ఏ లు పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రశాంత్ రెడ్డి కు సమ్మె నోటీసు అందజేశారు ఈ సందర్భంగావారుమాట్లాడుతూ. రాష్ట్ర కమిటి ఏకాభిప్రాయంసమ్మె చేయాలని నిర్ణమించటం జరిగింది దీర్ఘకాలికంగాపెండింగ్ వున్న సమస్యలను పరిష్కరించని శాంతియుతానిరవదిక సమ్మె నిర్వహిస్తామని ప్రభుత్వంవివో ఏలకు కనీస వేతనం 20,వేలు ఇవ్వాలి.సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ ఆర్ పాలసీ వర్తింపచేయాలి.అర్హులైన వివో లకు సీసీలుగా పదోన్నతి కల్పించాలిసాధారణ ఆరోగ్య భీమా వర్తింపచేయాలి టాబ్ సౌకర్యం కల్పంచాలి58 జేవోను సవరించాలి. అని అన్నారు సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతున్న అన్నారు ఈ కార్యక్రమంలోఅరుణోదయ వివో లు మనీషా సంధ్య సంతోష కవితా శిరీష తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు పనులు పూర్తి చేసి బస్సు సౌకర్యం కల్పించాలి

ఏఐఎస్ఎఫ్, వీజేఎస్ ఆధ్వర్యంలో ధర్నా

**అడ్డగూడూరు, మే 20 (ప్రభాత వార్త):**

గురజాల నుండి జానకీపురం వరకు శంకుస్థాపన చేసి మధ్యలోనే నిలిపివేసిన బీటీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేసి, నకిరేకల్ టు మోత్కూర్ వయా అడ్డగూడూరు మండల కేంద్రం మీదగా ఆర్టీసీ బస్సు నడపాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్, వీజేఎస్ ఆధ్వర్యంలో బుధవారం మానేయకుంట ఎక్స్ రోడ్ వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ మాట్లాడుతూ.. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సొంత ప్రాంతాలను అనుసంధానం చేసే ఈ ప్రధాన రహదారి పనులు నిలిచిపోవడంతో ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి గుంతలమయంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని రోడ్డు పనులు పూర్తి చేసి మోత్కూర్-నకిరేకల్ వయా అడ్డగూడూరు రూట్‌లో బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వీజేఎస్ ఓయూ అధ్యక్షుడు చెరుకు శివరాజ్ మాట్లాడుతూ.. రోడ్డు పనులు వెంటనే ప్రారంభించకపోతే వెల్దేవి, గట్టుసింగారం, మానాయికుంట గ్రామాల ప్రజలను ఏకం చేసి విడతల వారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ధర్నాకు బీఆర్ఎస్వీ నాయకులు మేడబోయిన రాజు, బోయినపల్లి అఖిల్ మద్దతు తెలుపుతూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి వంశీకుమార్, ఉప్పల వంశీ, నిఖిల్, వీజేఎస్ నాయకులు నాని, శశికాంత్, గ్రామస్తులు సత్తయ్య, విజయ్‌కుమార్, బాబు, లచ్చయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విత్తన - ఎరువులలో క్వాలిటీ క్వాంటిటీలో తేడా రావొద్దు

– జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

విత్తనాలు, ఎరువులు, పురుగుమందులలో క్వాలిటీ, క్వాంటిటీలో ఎలాంటి తేడా రావద్దని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా స్పష్టంచేశారు. బుధవారం కలెక్టరెట్‌లోవానాకాలం 2026సన్నాహక సమావేశంలో భాగంగా విత్తన, ఎరువుల, పురుగుమందుల డీలర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు ఎవరూకూడా అనుమతిలేని, నాణ్యతలేని విత్తనాలను విక్రయించరాదని ఆయన స్పష్టంచేశారు. ప్రభుత్వంలేదా కంపెనీలు నిర్ణయించిన ధరలకే విత్తనాలు, ఎరువులను విక్రయించాలన్నారు.తెల్లపేపర్ మీద విత్తనాల అమ్మకాలు జరగకూడదని, ఒరిజినల్ బిల్‌నిర్వహణ ఉండాలని, పూర్తివివరాలతో డీలర్‌సంతకం, రైతుసంతకం ఉండాలన్నారు.డీలర్లందరూ తమవద్ద ఉన్నవిత్తనాలు, ఎరువులస్టాక్ వివరాలను బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలన్నారు.గతసంవత్సరం జిల్లాలో అధిక దిగుబడులు సాధించామని, ఈ వానాకాలంలో కూడా అదేస్థాయిలో ఉత్పత్తి లక్ష్యంగా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయఅధికారి అంబికాసోని, డిఆర్డీఓ పీడీభాస్కర్, డీలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా సీత రాముల కల్యాణ మహోత్సవం

భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం

చందుర్తి/ ప్రభాతవార్త





చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో శ్రీ భక్తంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం బుధవారం కన్నుల పండవగా జరిగింది, ఆలయ 5వ వార్షికోత్సవం సందర్బంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. కళ్యాణ వేడుకల్లో బిజెపి రాష్ట్ర నాయకులు అల్లాడి రమేష్, సింగిల్ విండో ఛైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు ఎడ్ల కిషన్, దుమ్ము అంజయ్య, పోతరాజు నగేష్, ముద్దసాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు,కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సివిల్స్ పరీక్షనైనా సమర్థవంతంగా నిర్వహించాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మే 20 ప్రభాతవార్త :**

ఈనెల 24 ఆదివారం నాడు దరిదాపు తొమ్మిది లక్షలమంది విద్యార్థులు హాజరవుతున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎగ్జామ్ సివిల్స్ నైనా సమర్థవంతంగా ఎలాంటి ఆరోపణలకు తావులేకుండా లీకేజీకి అవకాశాలు లేకుండా నిర్వహించాలని భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ప్రజావేదిక రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. 23లక్షలమంది విద్యార్థులు రాసిన నీట్‌ప్రశ్నాపత్రం లీకైన నేపథ్యంలో దేశంలో జరుగుతున్న పరీక్షలపై విద్యార్థులు నమ్మకం కోల్పోతున్నారు కాబట్టి సివిల్స్ పరీక్షనైనా ఎలాంటి ఆరోపణలకి తావులేకుండా నిర్వహించాలని ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలలో పరీక్ష నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అభిప్రాయపడ్డారు. ఒక రాష్ట్ర శాసనసభ ఎన్నికలకి సిఆర్‌పిఎఫ్‌ని వినియోగించిన కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయి కీలకమైన పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించడానికి సిఆర్‌పిఎఫ్‌ని ఉపయోగించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత 89పర్యాయాలు ప్రశ్నాపత్రాలు లీక్ అయినాయి కాబట్టి పరీక్ష పై చర్చ లాంటి కార్యక్రమాలతో కాలం వెళ్లదీయకుండా విద్యార్థులకు నమ్మకం కలిగేవిధంగా పరీక్షలు నిర్వహించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీలో ముగ్గురు ప్రొఫెసర్ల పాత్ర ఉండటం అత్యంత శోచనీయమని విమర్శించారు.

## గూడూరులో హెరిటేజ్ వాక్

**గూడూరు, మే 20, ప్రభాతవార్త**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండలంలో బుధవారం హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని కాకతీయుల కాలం నాటి సనాతన శివాలయం, చోళుల కాలం నాటి లక్ష్మీనారాయణస్వామి ఆలయాలను అధికారులు, ప్రజాప్రతినిధుల సందర్శించారు. ఆలయాల ప్రాశస్త్యాన్ని ప్రజలకు తెలియజేసే విధంగా హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతి అధికారిణి స్వరూపరాణి, సర్పంచ్ వాంకుడోతు సునితాకొమ్మాలునాయక్, ఇంచార్జి ఎంపిడిఓ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ చంటి స్వామి, పంచాయతి కార్యదర్శి మధుమోహన్‌నాయుడు, హిందూఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు రాసమల్ల యాకయ్య, ఎండి రసూల్, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, పంచాయతి సిబ్బందితో పాటు రాజేష్, రాములు, షాజాన్ పాల్గొన్నారు.

